RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 240 శనివారం 29 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## అక్కడ 400 ఎకరాల భూమిని అమ్మడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా: కేటీఆర్




సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనను తప్పుబట్టిన కేటీఆర్

విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వృక్ష, జంతు జాతుల ఉనికిని గుర్తు చేసిన కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతి వినాశనానికి పాల్పడుతోందని విమర్శ

వెంటనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్

## నియోజకవర్గాల పునర్విభజన

# దక్షిణాదిపై దాడే

- ఆయా రాష్ట్రాలను నియంత్రించేందుకు కేంద్రం యత్నం
- దీనిపై కలిసికట్టుగా పోరాటం చేద్దాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు
- డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానం.. అసెంబ్లీ ఆమోదం




"దేశంలో 2026 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 నుంచి 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది.

హైదరాబాద్: "దేశంలో 2026 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 నుంచి 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది. రాష్ట్రాలను నియంత్రించడానికి పునర్విభజనను వినియోగించుకోవాలని కేంద్రం భావిస్తోంది.

## వేసవి దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్




- ★వేసవికాలంలో నీటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటుంది.
- ★ప్రజలంతా ఊర్లలోనే ఉంటారు..మూడు రోజుల పాటు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దని సూచించారు.
- ★వారి అభిప్రాయాలకు అనుగుణంగా నీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క

హైదరాబాద్: వేసవి దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. వేసవికాలంలో నీటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటుంది. మిగతా..2లో

# బ్యాంకాక్‌లో భూవిలయం

- కుప్పకూలిన భవనం కింద 90 మంది
- 1000 పడకల ఆస్పత్రి కొలాప్స్!
- బ్యాంకాక్‌లో కూలిన భవనం కింద చిక్కుకున్న 90 మంది
- మయన్మార్‌లో కుప్పకూలిన 1000 పడకల ఆస్పత్రి
- మయన్మార్‌తో పాటు థాయ్‌లాండ్‌లో 12 నిమిషాల వ్యవధిలోనే రెండు సార్లు భారీ భూకంపాలు
- 7.7 తీవ్రతతో భూకంపం సంభవించడం వల్ల పలు చోట్ల భవంతులు కుప్పకూలాయి




## ఎన్నికల్లో డీఎంకే, టీవీకే మధ్యనే పోటీ




- స్టాలిన్, మోదీపై విజయ్ నిప్పులు
- మోదీజీ..తమిళనాడుతో జాగ్రత్త
- బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం'రహస్యం'గా డీఎంకేకు సహకరిస్తోంది
- ఎన్నికలప్పుడు ఓట్ల కోసం కాంగ్రెస్ వైపు డీఎంకే ఉంటూ, కుంభకోణాలప్పుడు రహస్యంగా బీజేపీ సైడ్
- మునుపెన్నడూ చూడని ఎన్నికలు చూస్తారు

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో నిర్విరామంగా కొనసాగుతున్న సహాయక చర్యలు




- సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష
- టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగింపు
- ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలింపు

## సిట్‌లోకి సజ్జనార్ ?




- సీఎంతో కీలక సమావేశానికి హాజరైన ఆర్టీసీ ఎండీ
- కేవలం ప్రమోటర్లు, ఇన్‌ఫ్ల్యూయెన్సర్ల దగ్గరే ఆగకుండా బెట్టింగ్ యాప్స్ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు
- కీలక కేసులు పర్యవేక్షించిన అనుభవం

## రేషన్ కార్డు లేకున్నా సన్నబియ్యం పంపిణీ




- ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పన్న మంత్రి ఉత్తమ్
- సన్నబియ్యం పంపిణీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని వెల్లడి
- త్వరలో ఇతర సరకులనూ అందిస్తాం
- ఉగాది తర్వాత ఫ్యూచర్ సిటీకి భూమిపూజ

## వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా

# ధాన్యం కొనుగోళ్లు

- విజయవాడలో సివిల్ సప్లయిస్ లిమిటెడ్ బోర్డు సమావేశం
- మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం
- ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలపై మంత్రి సమీక్ష
- ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని,



## అక్కడ 400 ఎకరాల భూమిని అమ్మడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా: కేటీఆర్

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్ : కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీన్ని తాను వ్యతిరేకిస్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన నిరసనను వ్యక్తం చేశారు. ఈ భూమిని అమ్మడం ద్వారా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను కేటీఆర్ తప్పుబట్టారు. ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని సీఎం చేసిన ప్రకటన వాస్తవం కాదని ఆయన అన్నారు. "హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ) ప్రాంగణంలో 700లకు పైగా పుష్ప వృక్ష జాతులు, అనేక రకాల ప్రాణులు, సరీసృపాలు, ఇంకా 200లకు పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాకుండా, ఆ ప్రాంతంలోని శిలా నిర్మాణాలు బిలియన్ సంవత్సరాల చరిత్రను కలిగి ఉన్నాయి" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రాంతం పర్యావరణపరంగా ఎంతో ముఖ్యమైనదని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రకృతి రక్షణ గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం, మరోవైపు ప్రకృతిని నాశనం చేసేందుకు సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. "ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చి, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తుంది" అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పర్యావరణ పరిరక్షణకు తీసుకున్న చర్యలను కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఈ భూమి అమ్మకం వెనుక ఉన్న ప్రభుత్వ ఉద్దేశాలను ప్రశ్నించారు.

## వేసవి దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్


మొదటి పేజి తరువాయి



ఈ మేరకు ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సీఈ, ఎస్ఈ, ఈఈ, డీఈలతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా తాగు నీటి సరఫరాపై సమీక్షలో మంత్రి సీతక్క చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించాలని అన్నారు. వారంలో నాలుగు రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండాలని చెప్పారు. మండలాన్ని యూనిటీగా తీసుకుని ఎంపీడీవో, ఇంట్రా ఏఈ, గ్రిడ్ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్‌లతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కమిటీలు సమన్వయంతో పని చేసి ఎక్కడ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు. వరుసగా పండుగలు వస్తున్నాయని.. ప్రజలంతా ఊర్లలోనే ఉంటారు..మూడు రోజుల పాటు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే విధంగా ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు, ఎలక్ట్రిసిటీ పనుల వల్ల ఎక్కడెక్కడ మిషన్ భగీరథ పైపులు దెబ్బతింటున్నాయో చూడాలని వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. దీనివల్ల అక్కడక్కడ తాత్కాలికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్లతో, వర్క్ ఇన్స్‌స్పెక్టర్లతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కాకుండా చూసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో ఏదైనా సమస్యలు తలెత్తితే.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. స్థానికంగా నీటి వనరులు అందుబాటులో ఉన్నచోట బోర్ వెల్స్‌ను హైర్ చేసుకోవాలని సూచించారు. గత పదేళ్లలో వేల సంఖ్యలో బోర్లను పట్టించుకోలేదని అన్నారు. తాము వాటన్నిటిని మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచామని చెప్పారు. మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు గాని గ్రామాలను ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. కొందరు తమ వీధుల్లో బోర్లు వేయించుకునేందుకు తాగునీటి సమస్యలు ఉన్నట్లుగా చెబుతున్నారన్నారు. తాగునీటి సరఫరాకు అవసరమైనంత నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కొత్త బోర్ల వైపు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యేలతో కలిసి మిషన్ భగీరథ అధికారులు సమావేశం కావాలని అన్నారు. వారి అభిప్రాయాలకు అనుగుణంగా నీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

## బ్యాంకాక్‌లో భూవిలయం

మొదటి పేజి తరువాయి



మయన్మార్‌తో పాటు థాయ్‌లాండ్‌లో 12 నిమిషాల వ్యవధిలోనే రెండు సార్లు భారీ భూకంపాలు సంభవించడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ భూ ప్రకంపనల ధాటికి అనేక భవంతులు ఊగిపోగా పలు భవనాలు నేలమట్టమయ్యాయి. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఎత్తైన భవనం పేకమేడలా కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతిచెందగా 90మంది గల్లంతైనట్లు ఆ దేశ రక్షణ మంత్రి వెల్లడించారు. సహాయక చర్యలు చేపట్టిన సిబ్బంది ఏడుగురిని రక్షించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. 7.7 తీవ్రతతో భూకంపం సంభవించడం వల్ల పలు చోట్ల భవంతులు కుప్పకూలిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. బ్యాంకాక్‌లో భూప్రకంపనలతో ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు బయటకు వచ్చాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బ్యాంకాక్‌లో మెట్రో, రైలు సేవలను నిలిపివేశారు.

**కుప్పకూలిన 1000 పడకల ఆస్పత్రి**

మరోవైపు, భూకంప తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడాలోని 1,000 పడకల ఆసుపత్రి కుప్పకూలింది. దీంతో అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఈ ఆసుపత్రికి ఇంకా పేరు పెట్టలేదు. ఈ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఇక్కడ అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఓ ఆంగ్లవార్తా సంస్థ కూడా పేర్కొంది. చాలా మంది తమ ఆత్మీయుల కోసం శిథిలాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు.మయన్మార్, థాయ్‌ల్యాండ్ సహా చైనా, భారత్, వియత్నాం తూర్పు ఆసియా దేశాల్లో 7.7, 6.4 తీవ్రతతో రెండు భూకంపాలొచ్చాయి. ఫలితంగా థాయ్‌ల్యాండ్, మయన్మార్‌లో భారీగా ఆస్తినష్టం జరిగింది. మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మాండల్యా అనే ప్రదేశంలో మసీదు కూలి దాదాపు 20 మంది చనిపోగా టవుంగూలో పునరావాస కేంద్రం ధ్వంసమై మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మయన్మార్‌లోని సైనిక పాలకులు అంతర్జాతీయ సమాజం సాయం చేయాలని కోరారు.

# రేషన్ కార్డు లేకున్నా సన్నబియ్యం పంపిణీ

మొదటి పేజి తరువాయి



రేషన్ కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే సన్న బియ్యం ఇస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్? రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుందని తెలిపారు. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదని, దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారని అన్నారు.

**త్వరలో ఇతర సరకులనూ అందిస్తాం :** సన్న బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు చౌక ధరల దుకాణాల ద్వారా అందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశామని, కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నట్లు చెప్పారు. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు."తెలంగాణలోని పేద, నిరుపేదల జీవితాల్లో పెద్ద మార్పు తీసుకురావాలని మేము భావిస్తున్నాం. భారత దేశంలోని 28 రాష్ట్రాలలో ఎక్కడ కూడా ఆహార భద్రతకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మేము అన్నింటిని పరిశీలించే చెబుతున్నాం. ఈ ఆహార పదార్థాలను చాలా మంది వినియోగించుకోవట్లేదు. ఉగాది రోజున హుజూర్?నగర్?లో ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి సన్నబియ్యం పథకం ప్రారంభిస్తారు" – ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి

**ఉగాది తర్వాత ఫ్యూచర్ సిటీకి భూమిపూజ :** ఉగాది తర్వాత ఏఐ ఫ్యూచర్ సిటీకి భూమిపూజ చేయనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు రూపొందించామని, 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మించ తలపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు టెక్ సంస్థలు ముందుకు వస్తున్నాయని, ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో తెలంగాణ హబ్‌గా మారుతుందని శ్రీధర్‌బాబు అన్నారు. క్వాంటం కంప్యూటింగ్‌లో కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్న శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలు ఎదిగితే రాష్ట్రం వృద్ధి చెందుతుందని, ప్రతిభ గల యువతే రాష్ట్రానికి ఉన్న అతిపెద్ద ఆస్తి అని అభిప్రాయపడ్డారు.

# వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు

మొదటి పేజి తరువాయి



మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, దీనికి గాను రూ.8,138 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ధాన్యం కొనుగోలును మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్ఎస్కేలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. మొదటి ఉచిత సిలిండర్ పొందేందుకు 2025 మార్చి 31 వరకు గడువు ఉందని, ఇప్పటివరకు 98 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ సిలిండర్లను నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చని, పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ చేయబడుతుందని తెలిపారు. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ చేయబడుతుంది. ఈ పథకానికి సంబంధించిన సమస్యలు లేదా సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1967కు కాల్ చేయాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, భద్రతను మెరుగుపరిచేందుకు ప్రైవేటు గోడౌన్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా గోడౌన్లలోని సరుకు నిల్వలను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కోసం హాస్టల్స్‌కు 1.14 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. తృణధాన్యాల వినియోగం పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, త్వరలో చౌక ధరల దుకాణాల ద్వారా రాగులు, కొర్రలు, సజ్జలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎండీ మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో డీఎంకే, టీవీకే మధ్యనే పోటీ

మొదటి పేజి తరువాయి

తమిళగ వెట్రి కళంగం అధ్యక్షుడు విజయ్ నేరుగా డీఎంకే, బీజేపీపై విరుచుకుపడ్డారు. 2026 ఎన్నికల్లో పోటీ టీవీకే, డీఎంకే మధ్యనే ఉంటుందన్నారు. శుక్రవారంనాడు తిరువన్మయూర్‌లో టీవీకే తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. వక్ఫ్ సవరణను కేంద్ర ఉపసంహరిచుకోవాలని కేంద్రాన్ని కోరుతూ ఒక తీర్మానం, త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తూ, ద్విభాషా విధానానికి తాము కట్టుబడి ఉన్నామని చెబుతూ మరో తీర్మానం చేశారు. మొత్తం 17 తీర్మానాలను ఈ సమావేశంలో ఆమోదించారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, రాజకీయాలంటే ఒక్క కుటుంబం మాత్రమే బతాకాలనుకోవడం కాదని, డీఎంకే తమ పార్టీ కార్యక్రమాలను, సమావేశాలను అడ్డుకుటుందోందని విమర్శించారు. అన్ని అడ్డంకులను అధిగమించి ఈరోజు తాము సమావేశమయ్యామని, ఎలాంటి అవాంతరాలు వచ్చినా పార్టీ కార్యకర్తలను కులుసుకుంటూ సమావేశాలు కొనసాగిస్తూనే ఉంటామని చెప్పారు. స్టాలిన్ పేరును తొలిసారి నేరుగా ప్రస్తావిస్తూ, పేరులో ధైర్యం ఉంటే చాలదని, పనుల్లో కూడా చూపించాలని అన్నారు. డీఎంకే ఫాసిస్ట్ పాలనకు ఏమాత్రం తీసిపోదని ఘాటు విమర్శలు చేశారు.

**మోదీజీ..తమిళనాడుతో జాగ్రత్త**

బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం'రహస్యం'గా డీఎంకేకు సహకరిస్తోందని విజయ్ ఆరోపించారు. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం కాంగ్రెస్ వైపు డీఎంకే ఉంటూ, కుంభకోణాలప్పుడు రహస్యంగా బీజేపీ సైడ్ ఉంటోందని అన్నారు. తమళనాడు పట్ల బీజేపీ వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు. "మీరు రాష్ట్ర జీఎస్‌టీ తీసుకుంటున్నారు కానీ తమిళనాడుకు నిధులివ్వడం లేదు. విద్యకు నిధులు ఇవ్వకుండా త్రిభాషా విధానాన్ని రుద్దుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో తమిళనాడు సీట్లు లాగేసుకుంటున్నారు. రాష్ట్రాన్ని ఏ డైరెక్షన్‌లో తీసుకువెళ్లాలనుకుంటున్నారో మీ ప్లాన్స్ అన్నీ మాకు తెలుసు. మోదీజీ... మీరు ఒక దేశం ఒకే ఎన్నికలు తెస్తున్నారు. తమిళనాడును చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేయండి. తమిళనాడు ఎన్నింటినో తట్టుకుని నిలబడింది. ఆ విషయం మరిచిపోవద్దు. బి కేర్‌ఫుల్" అని విజయ్ హెచ్చరించారు. పెరియార్ సామాజిక న్యాయం, కామరాజ్ నిజాయితీపాలన, అంబేద్కర్ సమన్యాయం, సమానావకాశాలు, వేలు నచియార్ సోషల్ ఇన్‌క్ల్యూజివిటీ, మతసామరస్యం, నీటి వనరుల కోసం పోరాటం వంటి వాటిని తమ పార్టీ సిద్ధాంతాలుగా తీసుకున్నట్టు చెప్పారు.

**మునుపెన్నడూ చూడని ఎన్నికలు చూస్తారు**

వచే ఏడాది అసెంబ్లీ ఎన్నికలపై విజయ్ మాట్లాడుతూ, మునుపెన్నడూ చూడని ఎన్నికలను వచ్చే ఏడాది చూస్తారని అన్నారు. ఇవి కేవలం రెండు పార్టీల మధ్య జరిగే ఎన్నికలని అన్నారు. టీవీకే, డీఎంకే మధ్యనే పోటీ ఉంటుందని తెలిపారు. "గాలిని, వర్షాన్ని, సూర్యుడిని, ప్రకృతిని ఎవరు ఆపగలరు?. ఇవన్నీ దేవుడు సృష్టించాడు. అలాగే, మా ప్రజల కోసం సాగే రాజకీయాలను ఎవరూ ఆపలేరు" అని విజయ్ ధంకా బజాయించారు.

# సిట్‌లోకి సజ్జనార్ ?



కేవలం ప్రమోటర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్ల దగ్గరే ఆగకుండా బెట్టింగ్ యాప్స్ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఇందులో సీనియర్ ఐపీఎస్ అధికారి, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సైతం కీలకపాత్ర పోషించనున్నారని తెలుస్తోంది. సిట్ ఏర్పాటుపై బుధవారం అసెంబ్లీలో ప్రకటన చేయడానికి ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఓ కీలక సమావేశం నిర్వహించారు. శాసనసభ ప్రాంగణంలోని ఆయన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్‌లతో పాటు సజ్జనార్ సైతం పాల్గొన్నారు.

**కీలక కేసులు పర్యవేక్షించిన అనుభవం**

సజ్జనార్ సీఐడీ ఎస్పీగా ఉన్నప్పుడు మల్టీ లెవల్ మార్కెటింగ్‌పై పోరు ప్రకటించారు. వివిధ సంస్థల కార్యకలాపాలను బహిర్గతం చేయడంతో పాటు ప్రత్యేక చట్టం రావడానికీ కారణమయ్యారు. సైబరాబాద్ సీపీగా పనిచేసిన రోజుల్లోనూ అనేక బెట్టింగ్ యాప్స్‌పై కేసులు నమోదు చేయించడంతోపాటు వాటి దర్యాప్తుల్ని పర్యవేక్షించారు. ఇటీవల ఆయన సోషల్‌మీడియా వేదికగా చేపట్టిన 'హ్యష్ ట్యాగ్ సే నో టు బెట్టింగ్ యాప్స్'క్యాంపెయినింగ్ వైరల్‌గా మారింది. దీని కారణంగానే ఆయా యాప్స్, సెలబ్రెటీలు, ఇన్‌ఫ్యూయెన్సర్లపై ఫిర్యాదులు, కేసుల నమోదు తదితర పరిణామాలు చోటు చేసుకున్నాయి. అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి ఏర్పాటు చేసే సిట్‌లో సజ్జనార్‌కు స్థానం కల్పించాలని యోచిస్తున్నట్టు తెలిసింది. నేరుగా సిట్‌లోకి తీసుకోవడమా? ప్రస్తుతం ఆయనకు ఉన్న బాధ్యతల నేపథ్యంలో సూచనలు, సలహాలతో సిట్ ఏర్పాటు, దర్యాప్తు చేయించడమా? అనేది ఒకట్రెండు రోజుల్లో తేలనుంది.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో నిర్విరామంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్న సహాయక బృందాల సహాయక చర్యలపై అభినందిస్తూ, రెట్టింపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారీ కేడింగ్ చేసినట్లు, జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు టెలిటెల్, బాక్స్ క్రీప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షణ జరుపుతున్నట్లు వివరించారు.టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు, తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ, ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నాయన్నారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, టీబీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్‌తో కట్ చేస్తూ వాటి భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. తవ్వకాల ద్వారా తీస్తున్న మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు, ప్రమాద ప్రదేశ సమీపం వరకు కన్వేయర్ బెల్ట్‌ను పొడిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, జీఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, హైడ్రా అధికారి యజ్ఞ నారాయణ, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 29 - 03 - 2025

# నది ఎంత దూరం?



ఇది నా చిన్ననాటి సాహసం గురించిన ముచ్చట. అప్పుడు మా ఇంటికి కొంతదూరంలో ఉన్న చిన్ననదిని చూడాలని నాకు గొప్ప కుతూహలంగా ఉండేది. ఓరోజు ఆ నదిని ఎలాగైనా చూడాలని నిశ్చయించుకున్నాను. అయితే, మా ఇంటికి%ొ% నదికి మధ్య ఓ పెద్దకొండ అడ్డుగా ఉంటుంది. దట్టమైన అడవితో నిండిన ఆ కొండ వెనక నది ఒదిగిపోయింది. కంటికి కనిపించనప్పటికి కొండ అవతల నది ఉందని%ొ% అది ఎలా ఉంటుందో కూడా నాకు తెలుసు. మరి తెలుసంటే నా కండ్లతో నదిని ప్రత్యక్షంగా అయితే ఎప్పుడూ చూడలేదు. మా ఊరివాళ్ల నుంచి నది గురించి, నదీ నీళ్లలో ఉన్న చేపల గురించి, అందులోని బండల గురించి వినడం మాత్రం జరిగింది! కానీ, ఆ నది నీళ్లను నా చేతితో తాకడం, దాని గురించి ప్రత్యక్షంగా అనుభూతి చెందడం మాత్రం తీరని కోరికగా మిగిలిపోయింది. ఓరోజు నేను కొండకు ఎదురుగా ఉన్న ఓ గుట్టమీదున్న మా ఇంటి ముందు నిలబడి ఉన్నాను. నదిని గురించి కలగంటూ లోయ మొత్తం ఓసారి కలియజూశాను. నా కాళ్లకు అప్పుడు బూట్లు లేవు. లేవంటే నాకు బూట్లు కొనుక్కునే స్తోమత లేదని కాదు. ఆ సమయంలో మాత్రమే లేవని! పైగా, నాక్కూడా బూట్లు లేకుండానే తిరగడం ఇష్టం. ఎందుకంటే వెచ్చని రాళ్లు, చల్లటి గడ్డిని అనుభూతి చెందడం నాకు మహాయిష్టం కాబట్టి. ఇక బూట్లు లేకపోవడం అనేది, వాటిని నా వెంట తీసుకువెళ్లడం అనే సమస్య నుంచి గట్టెక్కించింది. అప్పుడు పదకొండు గంటల సమయం. మా అమ్మానాన్నలు బయటికి వెళ్లారు. సాయంత్రం వరకు వాళ్లు ఇంటికి రారనే సంగతి నాకు ముందే తెలుసు. దాంతో నేను నదిని ఎట్టి పరిస్థితుల్లోనూ చూడటానికి సిద్ధమయ్యాను. తినడానికి వెంట తీసుకెళ్లడానికి ఇంట్లో వెతకగా ఓ రొట్టె కనిపించింది. ఇక దారిలో ఏవైనా పండ్లు తప్పకుండా దొరుకుతాయి. మొత్తానికి చాలాకాలంగా ఎదురుచూస్తున్న సమయం ఆరోజు చిక్కిందన్నమాట. ఎందుకంటే మా అమ్మానాన్నలు ఇద్దరూ కలిసి వాళ్ల దోస్తుల ఇంటికి ఒకేసారి వెళ్లడం ఎప్పుడోగాని జరగని పని. నదిని చూసి చీకటి పడకముందే ఇంటికి రాగలిగితే, నేను ఎక్కడికి వెళ్లిందీ వారికి తెలిసే అవకాశమే లేదు. అనుకున్నదే తడవుగా, నేను రొట్టెను పేపర్‌లో చుట్టుకున్నాను. తలుపులు, కిటికీలు అన్నీ మూసేసి బయటపడ్డాను. నదికి వెళ్లే దారి వాలుగా లోయలోకి వెళ్తుంది. తర్వాత మళ్లీ ఎగువకు వెళ్లి ఎదురుగా ఉన్న కొండ చుట్టూ తిరుగుతుంది. దానిని ఊరివాళ్లు, కట్టెలు కొట్టేవాళ్లు, పాలవాళ్లు, గొర్రెలకాపర్లు, కంచర గాడిదల యజమానులు తరచుగా ఉపయోగిస్తూనే ఉంటారు. అయితే కొండకు ఆవల, నదికి దగ్గరగా ఊళ్లు మాత్రం లేవు. ఈ సంగతి కూడా నాకు గుర్తు. నడుస్తూ ఉండగా నాకు ఓ కట్టెలు కొట్టే అతను ఎదురుపడ్డాడు. ఆయనను నది ఎంత దూరం ఉందని అడిగాను. అతను పొట్టిగా, బలంగా, డబ్బా ముఖంతో గుత్తులుగా పొడుచుకు వచ్చిన కరకైన కండరాలతో ఉన్నాడు. 'ఏడు మైళ్లు' అన్నాడు. మళ్లీ తనే 'ఎందుకు?' అని అడిగాడు. నేనే మాత్రం తడుముకోకుండా 'నదిని చూడాలని బయల్దేరాను' అని చెప్పాను. 'ఒక్కడివేనా?'%ొ% 'ఆ%ొ% ఒక్కణ్నే'%ొ% 'నదిని చేరాలంటే మూడు గంటలకుపైగా పడుతుంది మరి. మళ్లీ వెనక్కి రావాలి. చీకటి పడొచ్చు. పైగా అదంత సులువైన బాట కూడా కాదు' అని హెచ్చరికగా వివరించాడు. 'కానీ.. నేను వేగంగా నడవగలను' అనైతే అన్నాను కానీ, అప్పటివరకు నేనెప్పుడూ కూడా మా ఇల్లు, బడి మధ్య ఉన్న రెండు మైళ్ల దూరానికి మించి నడవలేదు. కట్టెలు కొట్టే అతణ్ని దాటుకుని, గుట్ట దిగువకు నడవడం కొనసాగించాను. అది చుట్టూ తిరుగుతూ, మలుపులతో ఉన్న బాట. పైగా వేగంగా నడుస్తున్న క్రమంలో నేను ఒకట్రెండు సార్లు జారిపడ్డాను. పక్కనే ఉన్న పొదల్లోకి తూలిపడ్డాను. ఇంకా నున్నగా ఉన్న పైన్ చెట్ల ముళ్ల వాలులోకి పడిపోయాను కూడా. మా ఇల్లు ఉన్న గుట్ట అంతా కూడా దట్టమైన పచ్చటి ఫెర్న్ చెట్లతో నిండి ఉంది. ఆ చెట్లన్నీ రకరకాల తీగలలో చిక్కుకుపోయి ఉన్నాయి. అప్పుడప్పుడూ ఆకులు, ఫెర్న్‌ల చాటునుంచి బంగారు రంగులో ఉన్న అడవి డాలియా పూలు తలలెత్తి తొంగి చూస్తున్నాయి. ఆ వెంటనే నేను లోయలో ఉన్నాను. దారి కూడా తిన్నగా ఎదురుగా ఉన్న పెద్దకొండ ఎగువకు వెళ్లడం మొదలుపెట్టింది. ఇంతలో ఓ అమ్మాయి ఎదురుగా వస్తుండటం నేను గమనించాను. ఆమె చేతిలో గడ్డి కోయడానికి ఓ కొడవలి ఉంది. ఆమె ముక్కుకు, చెవులకు రింగులు ఉన్నాయి. చేతులను బరువైన గాజులు కప్పి ఉన్నాయి. ఆమె మణికట్టును సుతారంగా కదుపుతూ ఉంటే గాజులు సంగీతం పలికిస్తున్నాయి. ఆ దృశ్యం ఆమె చేతులే మనతో మాట్లాడుతున్నాయా అనిపించేలా ఉంది. 'నదిని చేరుకోవడానికి ఎంత దూరం నడవాలి?' నేను ఆ అమ్మాయిని అడిగాను. అయితే, ఆమె బహుశా నదిని ఎప్పుడూ చూడలేదేమో! లేదంటే వేరే నది గురించి ఆలోచించిందో ఏమో, ఏమాత్రం తడుముకోకుండా, 'ఇరవై మైళ్లు' అని చెప్పింది. నేను నవ్వుకున్నాను. ఆ మాటలు పట్టించుకోకుండా బాట వెంబడి ఉరకడం మొదలుపెట్టాను. ఇంతలో ఒక చిలుక ఎక్కణ్నుంచో అకస్మాత్తుగా కిచకిచ అరిచింది. నీలం ఆకుపచ్చ మెరుపుతో నా తలమీదుగా తక్కువ ఎత్తులో ఎగిరింది. అది కూడా బాటవెంట నాతోపాటే కొంతదూరం వచ్చింది. నేను కూడా గాలిలో గంతులతో కూడిన దాని ఎగరడాన్ని అనుకరించాను. అలా బాట ఎత్తుకు వెళ్లేవరకు దానిని అనుసరిస్తూ ఉరికాను. ఆ చిలుక చెట్ల మధ్య మాయమైపోయింది. ఇంతలో కొండవాలుగా నీళ్లు జాలు చప్పుడు వినిపించింది. దాహంగా ఉండటంతో నీళ్లు తాగడానికి అక్కడ ఆగాను. చల్లగా, శరీరాన్ని కోసేంత పదునుగా ఉన్నప్పటికీ ఆ నీళ్లు నాలో తాజాదనాన్ని నింపాయి. మళ్లీ నడక సాగించాను. ఎండగా ఉండటంతో కాసేపట్లోనే నాకు మళ్లీ దాహం వేసింది. మిట్టమధ్యాహ్నం దాటింది. సూర్యుడు కొండ ఆవలి వైపు దిగడానికి సిద్ధమవుతున్నాడు. ఇంకా దుమ్ముతో ఉన్న బాట కూడా వేడెక్కుతున్నది. బాటమీద ఉన్న చిన్నచిన్న రాళ్లు నా కాళ్లకు చురుకు పుట్టిస్తున్నాయి. మొత్తానికి నేను కనీసం సగం దూరమైనా నడిచి ఉంటానని నమ్మకంగా ఉంది. అప్పటికి నేను నడవబట్టి గంటకు పైగానే అయ్యింది.

# నిరంతరం యు డి ఐ డి కార్డులు జారీ

## కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 28 :** సదరన్ సర్టిఫికెట్ అర్హత పొందిన వారికి, నిరంతరం యు డి ఐ డి కార్డులు జారీ చేయబడునని, కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్ర ఆస్పత్రి లో యు డి ఐ డి కార్యాలయాన్ని ప్రారంభించారు.జిల్లా లో మొత్తం 19250 మంది సదరన్ సర్టిఫికెట్లు, కార్డులు ఉన్న వికలాంగుల తో పాటు , కొత్తగా సదరన్ సర్టిఫికేట్ అర్హత పొందిన వారికి నిరంతరము యు డి ఐ డి కార్డులు జారీ చేయబడునని వివరించారు.చేయూత పెన్షన్ లు పొందుతున్న 12940 మంది వికలాంగులకు ప్రతి ఒక్కరికి నెలకు రూ.4016 చొప్పున రూ.5.20కోట్లు ప్రభుత్వము ప్రతి నెల బ్యాంకు ,పోస్టాఫీసు ద్వారా చెల్లించడం జరుగుతుంది అన్నారు.

యు డి ఐ డి కార్డ్ ప్రయోజనాలు

1)ఒకే ఐడి తో దేశములో ఎక్కడైనా అనేక సేవలు పొందవచ్చుని ,అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఒకే కార్డ్ ద్వారా లబ్ది పొందవచ్చును

2)ఆన్‌లైన్ వెరిఫికేషన్ - ఎక్కడైనా ఈ కార్డ్ తో మీ డిసేబిలిటీ స్టేటస్‌ను ధృవీకరించుకోవచ్చు.

3)ఉచిత , సబ్సిడీ సేవలు - ఆరోగ్య సంరక్షణ, ప్రయాణ రాయితీలు, విద్యా సబ్సిడీలు, ఉపకరణాల సరఫరా వంటి ప్రయోజనాలు లభిస్తాయి.

4) ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ - అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ సేవలతో లింక్ చేసి ఉపయోగించుకోవచ్చు.

5). ఇది ఒక శాశ్వత గుర్తింపు ఐడి - యు డి ఐ డి కార్డ్



జీవితాంతం ఉపయోగపడుతుంది.

సదరమ్ సర్టిఫికేట్ మంజూరీ ప్రక్రియ యు డి ఐ డి కార్డుకు మార్చబడినది అని యు డి ఐ డి (యూనిక్ డిసబులిటీ ఐడి) అనేది భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక గుర్తింపు కార్డు గా తెలిపారు. దివ్యాంగు ల కు (విశిష్ట అవసరాలున్న వారికి) వివిధ రకాల ప్రభుత్వ సేవలు రాయితీలు పొందడాన్ని సులభతరం అవుతుంది అన్నారు. వెబ్ పోర్టల్ నందు మీరు స్వంతంగా లేక ఏదైనా మీ సేవా సెంటర్ల ద్వారా ఆన్లైన్లో దరఖాస్తును నమోదు చేయుటకు అవకాశము కల్పించడం జరిగినది ,కార్డు కొత్తగా నమోదు చేయుటకు పాస్ పోర్టు సైజు ఫోటో, ఆధార్ కార్డు,,సంతకము లేదా వ్రేలు ముద్ర స్కాన్, మొబైల్ నెంబర్ (ఓటిపి గురించి) అవసరము కలదు. అంధత్వము (కంటి చూపు లోపం) వైకల్యము కల్గిన దివ్యాంగులు రీజినల్ ఐ హాస్పిటల్ జిల్లా మెడికల్ బోర్డును ఎంపిక చేసుకోవాలి. ఇతర వైకల్యములు కల్గిన దివ్యాంగులు జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఎంపిక చేసుకోవాలి అని తెలిపారు.సూపరింటెండెంట్ (సీఎమ్ఓ) లబ్దిదారుల అప్లికేషన్ ను పరిశీలించి వైకల్య నిర్ధారణ కొరకు ఆన్లైన్ ద్వారా సంబంధిత స్పెషలిస్ట్ వైద్య అధికారులకు ఫార్వార్డ్ చేయబడును. తదుపరి సంబంధిత స్పెషలిస్ట్ వైద్యాదికారులు మీ వైకల్యమును పరిశీలించి వైకల్య శాతాన్ని నిర్ణయించి ఆన్లైన్ లో పొందుపరచి మెడికల్ బోర్డు సూపరింటెండెంట్ (సీఈవో) లాగిన్ కి పంపుట జరుగుతుంది అన్నారు.స్పెషలిస్ట్ వైద్య అధికారుల ద్వారా తమ లాగిన్ లో వచ్చిన ధృవీకరణ పత్రాలను పరిశీలించి యు డి ఐ డి కార్డు మంజూరీ కొరకు ప్రతిపాదిస్తారు అని తెలిపారు.మెడికల్ బోర్డుల ధృవీకరణ ఆధారంగా సంబంధిత అధికారులు యు డి ఐ డి కార్డు జనరేట్ చేసి దరఖాస్తుదారు పేర్కొన్న చిరునామాకు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపబడును.యు డి ఐ డి ద్వారా లభించే ముఖ్యమైన పథకాలు: దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు (వీల్ చైర్ హెరింగ్ అయిడ్ .), విద్యా రాయితీలు ,స్కాలర్‌షిప్‌లు, రైల్వే బస్సుల్లో ప్రయాణ రాయితీలు, ప్రత్యేక ఉపాధి అవకాశాలు , రిజర్వేషన్‌లు, వైద్య చికిత్సల్లో రాయితీలు పొందవచ్చును . హెల్ప్‌లైన్ నంబర్: 1800-11-4515.ఈ కార్యక్రమము లో మెడికల్ సూపరిండెంట్ డా. రాజారావు , బి సి హెచ్ ఎస్ డా. చిన్నా నాయక్, డిప్యూటీ సూపరిండెంట్ డా. వెంకటేశ్వర్లు , ఆర్ ఎం ఓ డా. కిరణ్ , డా.పాండు నాయక్ , డా. శంకర్ , డా. సద్గునా చారి , డా. రాజ లింగం, డా. రమేష్, డా.బాలాజీ , పి.శ్రీనివాస్ అడిషనల్ డి.ఆర్.డి.ఓ , శ్రీనివాస్ ఏపీవో పెన్షన్, కె.రాజేశ్వరి సీనియర్ అసిస్టెంట్ , యస్.రాణి కంప్యూటర్ ఆపరేటర్ మరియు ఆసుపత్రి సిబ్బంది , డి ఆర్ డి ఏ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అ ప్రజాస్వామికంగా రైతాంగాని అణిచివేస్తే తిరుగుబాటు

**కేంద్రంలోని మోడీ, పంజాబ్ ఆప్ ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలు ,సంపన్న వర్గాల కొమ్ముకాస్తున్నాయి.**

**ఆలేరు రైల్వే గేట్ చౌరస్తాలో మోడీ ,పంజాబ్ ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం**

**అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కల్లేపు అడివయ్య, బేజాడి కుమార్**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మార్చి 28 :** రైతాంగ అణిచివేత అప్రజాస్వామికమని, తిరుగుబాటుకు దారితీస్తుందని ,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కళ్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమారులు వెల్లడించారు.సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్ కె ఎం) ఇచ్చిన పిలుపుమేరకు ఆలేరు రైల్వే గేట్ చౌరస్తాలో కేంద్రం లోని మోడీ , పంజాబ్ ఆఫ్ ప్రభుత్వాల దిష్టి బొమ్మలను దహనం చేశారు.పంజాబ్




లో రైతాంగం చేస్తున్న ఉద్యమంపై ఆఫ్ , కేంద్రంలోని మోడీ ప్రభుత్వాలు కలిసి రైతాంగ పోరాటం అణిచివేయడం అప్రజాస్వామ్యమని , తిరుగుబాటుకు దారి తీస్తుందని హెచ్చరించారు. రాజ్యాంగ పరిధిలో ప్రజాస్వామ్య బద్ధంగా రైతాంగ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అన్నారు. ఢిల్లీలో గత రైతు ఉద్యమం సందర్భంగా మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పంజాబ్ రైతులు చేస్తున్న ఉద్యమంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అణిచి వేయాలని చూస్తే ,తిరుగుబాటుకు దారితీస్తుంది పేర్కొన్నారు.పంజాబ్ లో రైతులపై అణిచివేత ఆప్ ప్రభుత్వ పతనానికి దారితీస్తోంది హెచ్చరించారు.అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్),సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని ఎరుగని మోడీ, ఆఫ్ ప్రభుత్వాలు బడా కార్పోరేట్ సంపన్న వర్గాలకు సేవ చేస్తుందని,దేశ వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పగించి,రైతాంగాన్ని నిట్టనిలువునా ముంచ దానికి కంకణం కట్టుకున్నదని ఆరోపించారు.పాలకులు ఇదే తరహాలో ప్రభుత్వాలు రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే రాబోయే కాలంలో రైతాంగ,ప్రజా ఉద్యమాలు, తిరుగుబాట్లు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, పిన్నపురెడ్డి, రాఘవరెడ్డి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, బర్మ బాబు ,బుడిగే లక్ష్మయ్య, చిరబోయిన కొమురయ్య, తలారి వెంకటేష్, తమ్ముడి అంజయ్య, కర్రే స్వామి, కొమ్మిడి గోపాల్ రెడ్డి, వంగాల మధుసూదన్ రెడ్డి, ముద్దేపాక చంద్రయ్య, గడ్డం మంకయ్య, పంజాల మురళి, బుగ్గ యాదగిరి, కుండే బీరయ్య,పూసల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం




**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ :** భువనగిరి మండల కాంగ్రెస్ యొక్క జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని భువనగిరిలోని షాదీఖానాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కాంగ్రెస్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమ బోనగిరి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ సంధ్య రెడ్డి గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలను ఉద్దేశించి ఇన్చార్జి బుద్ధ సంధ్యారెడ్డి మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రం నుండి నేటి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ పెద్దలైన నరేంద్ర మోడీ అమిషాలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకమైనటువంటి కార్యక్రమాలు చేపలతో మాట్లాడుతూ ఈ దేశం వెనకబడడానికి కారణమే కాంగ్రెస్ పార్టీ అని చెప్పి చెబుతూ అలాగే రాజ్యాంగాన్ని మార్చాలి రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్చర్ కూడా చేంజ్ చేయాలని సంకల్పంతో మనువాదుల ఉన్నారని ఆయన జై బాబు అంటే ఈ దేశ స్వాతంత్ర సమరంలో మహాత్మా గాంధీ గారు ఏ రకమైనటువంటి పాత్ర వహించారు ఈ దేశంలో 200 సంవత్సరాల పాటు నిరంకుశంగా పరిపాలించిన బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి అహింసా పద్ధతిలో ఉద్యమం చేసి ఈ దేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్మా గాంధీ గారి గురించి అవార్కులు చవాకులు మాట్లాడుతూ ఈ గాంధీ గారు ఈ దేశానికి ఏం చేశారు అని చెప్పి సావర్కర్ సిద్ధాంతంలో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ మనువాదులు మహాత్మా గాంధీని చిన్నగా చేస్తూ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వల్ల ఈ దేశానికి చాలా నష్టం జరిగిందని చెప్పి విద్యార్థులకు యువకులకు సమావేశాలు పెట్టి చెప్పి గాంధీ అంటే ఈ దేశ వ్యతిరేకి అని చెప్పి బ్రీడ్ చేయాలనే ఆలోచనతో ఉన్నారు అటువంటి వాటిని తిప్పికొట్టాలని అన్నారు అలాగే జై భీమ్ అంటే ఈ దేశాన్ని వదిలేసి వెళ్లిన బ్రిటిష్ వారు నుండి మనము తీసుకున్న తర్వాత ఈ దేశం ఏ రకంగా ఉండాలి ఎట్లా ఉండాలి అభివృద్ధి కార్యక్రమాలు ఏం చేసుకోవాలి ప్రణాళికలు ఎట్లా రూపొందించాలని చెప్పి బాబాసాహెబ్ అంబేద్కర్ గారి నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పడి రాజ్యాంగాన్ని లిఖించడం జరిగింది అట్టి రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తా ఉన్నారు గత పార్లమెంటు సమావేశాలలో మోడీ అమిత్ షా డైరెక్టుగా రాజ్యాంగాన్ని మార్చే ఆవశ్యకత చాలా ఉంది అని చెప్పి అనడాన్ని ఈ భారత దేశ హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల తాడిత పీడిత ప్రజలందరూ కలిసి ఏక కంఠం తో నినదించి ఈ మనువాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని చెప్పి నివ్వాలని ఈ దేశంలో ఉన్న సెక్యులర్ వాదులు కాంగ్రెస్ వాదులు అందరు కూడా తప్పు జరిగింది. జై సంవిధాన్ ఈ రాజ్యాంగం యొక్క విధులు విధానాలు మన యొక్క హక్కులు ఏ రకంగా ఉండాలి ఎట్లా ఉండాలి ఈ దేశాన్ని ఎట్లా ముందుకు తీసుకుపోవాలని ఆలోచన చేస్తున్న రాజ్యాంగాన్ని కూడా మార్చాలని ప్రయత్నాన్ని చేస్తూ ఈ దేశంలో రిజర్వేషన్లు ఎత్తి వేయాలని తోటి కేంద్ర ప్రభుత్వం ఉందని ఇట్టి చర్యలు అన్నిటిని కూడా మనమందరం ఏకకంఠంతో వ్యతిరేకించాలని బొజ్జ సంధ్య రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ గారు, పిసిసి డెలికేట్ నెంబర్ తంద్రులపల్లి రవికుమార్ గారు బ్లాక్అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, మాజీ సర్పంచి ఎల్లముల జంగయ్య, మండలంలోనిఅన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, పులిగిల్ల బాలయ్య, ధనకోటి, తుమ్మేటి వెంకటేశం, ఓరుగంటి అంజయ్య, స్వరూపంగా చందు పాల్గొన్నారు.

# అడ్డగుట్టలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్, మార్చి 28 :** ఆశ్రయ్, రెయిన్ బో హోమ్స్, జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ శిబిరాన్ని ప్రారంభించారు. పేదల కోసం బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఆమె అభినందించారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్యులు శిబిరానికి హాజరైన 150 మందికి బిపి షుగర్ పరీక్షించి ఉచితంగా మందులను అందజేసి, ఆరోగ్య సలహాలను వివరించారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం.శ్రీనివాస్ మోకాలు నొప్పులు, నడుము నొప్పులు ఉన్నవారికి ఎక్సర్ సైజులను చూపించారు.భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో మహిళలకు రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు.ఈ శిబిరంలో ఆశ్రయ్ సంస్థ డైరెక్టర్ నవీన్ రాజ్, ఆఫీసర్ గ్రేస్, సిబిసి కోఆర్డినేటర్ సుధాకర్, రెయిన్ బో ఫౌండేషన్ జాతీయ ప్రోగ్రాం డైరెక్టర్ ఎం శ్రీలత, సిటీ డెస్క్ మేనేజర్ క్రాంతి కిరణ్, భవిత ఫౌండేషన్ డైరెక్టర్ కబీర్, కిమ్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ విక్రమ్, జనహిత సేవా ట్రస్టు ప్రతినిధులు నరసింహమూర్తి, వెంకటనారాయణ, నర్సింగ్ రావు, స్థానిక బి.ఆర్.ఎస్. నాయకులు లింగాని శ్రీనివాస్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల జోలికి పోవద్దు కష్టాలు కొని తెచ్చుకోవద్దు

**యువత ఆన్ లైన్ బెట్టింగ్ లతో జీవితాలను అంధకారం చేసుకోవద్దు**

**తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా పెట్టాలి**

**బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మార్చి 28 :** బెట్టింగ్ యాప్ జోలికి పోవద్దు, కష్టాలను కొని తెచ్చు కోవద్దు అని, జిల్లా బిఆర్ఎస్ నాయకుడు జడల యశిల్ గౌడ్ యువతకు సందేశం ఇచ్చారు.నిరుద్యోగ యువత, అభం శుభం తెలియని విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు అని హితవు చెప్పారు. డబ్బు ఆశతో చేసే పనులు ఫలించక అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. తద్వారా ఎదురయ్యే సమస్యలకు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సామజిక వేత్త, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ యువతకు సూచించారు.అక్రమ యాప్ ల లో బెట్టింగ్ కు పాల్పడి ఆన్ లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న దురాశ భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన జీవితాలను అర్ధాంతరంగా తనువు చాలించే దుస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించ కుండా జాగ్రత్త వహించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల కోసం కష్టాలు అనుభవిస్తూ కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని కోరుకుంటున్న అందుకు పరిస్థితులు భిన్నంగా మారి తల్లిదండ్రుల ఆశలకు తూట్లు పొడుస్తున్న పిల్లల పట్ల సమాజం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది అని అభిప్రాయపడ్డారు.

# మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలి

## కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 28 :** మత్తు పదార్థాల బారిన పడకుండా గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు.మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లో నషా ముక్త్ భారత్(మిషన్ పరివర్తన )జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత రావు పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ నషా ముక్త్ భారత్ జిల్లా స్థాయి కమిటీలో ఉన్నటువంటి సభ్యులు పోలీసు, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ , ఎక్సైజ్, విద్యా శాఖ,విద్య , వైద్య, సార్ఫ్ న్యూ హోప్ ,ఎన్ జీవో లు మత్తు పదార్థాలకు అలవాటు పడినటువంటి.యువత పిల్లలు దాని బారి నుంచి రక్షించి.వారికి.మెడికల్ ,రిహాబిలిటేషన్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని. కమిటీ సభ్యులను కోరినారు.అదే విధంగా జిల్లాలోనీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఏసీపీ లక్ష్మి నారాయణ, సంక్షేమ అధికారి నరసింహా రావు, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జిల్లా వైద్యఅధికారి మనోహర్ ,జెడ్పీ సి .ఈ. ఓ శోభా రాణి , జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, సిడిపిఓ జ్యోష్ణ జిల్లా లీగల్ సెల్ అథారిటీ శంకర్ ప్రకాష్ రెడ్డి, న్యూ హోప్ ఎన్ జీవో కోమలి, సార్ఫ్ ఎన్ జీవో ప్రమీల,సంక్షేమ కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ శశికళ,యశోద, మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ శ్రవణ్, మంజుల, సుమ, తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో ఏఐ ల్యాబ్ ప్రారంభం



**బాల నగర్, తెలంగాణ సేన న్యూస్ :** బాలనగర్ మండల కేంద్రంలో ల్యాబ్స్ ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డిరెడ్డి గారు. తెలంగాణ సేన న్యూస్ మహబూబ్నగర్ జడ్చర్ల నియోజకవర్గం బాలనగర్ మండల కేంద్రంలో పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ

**జిల్లాలో ఏప్రిల్ మాసం కు 4307.669 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం కేటాయింపు**

**రెవెన్యూఅదనపు కలెక్టర్ వీరారెడ్డి**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్,మార్చ్ 28 :** ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం జిల్లా పౌరసరఫరాల అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు.2024-25 పంట సంవత్సరంలో సన్న రకం ధాన్యం క్వింటాలు ఒక్కింటికి కనీస మద్దతు ధరకు అదనంగా రూ.500 చొప్పున బోనస్ చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం ఇపుడు ఏప్రిల్ 2025 నుండి రేషన్ షాపులలో ఖచ్చితంగా సన్నబియ్యం మాత్రమే పంపిణీ చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసింది అన్నారు.ఇందుకు సంబంధించి జిల్లాలో 2,03,193 ఆహార భద్రత కార్డులు ఉండగా వాటిలో 6,37,964 లబ్దిదారులు మరియు 13,711 అంత్యోదయ ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటిలో 38,224 లబ్దిదారులు ఉన్నారు. మొత్తం 2,16,904 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 6,76,188 లబ్దిదారులు ఉన్నట్లు వివరించారు. అందుకు గాను ఏప్రిల్ మాసం పంపిణీ నిమిత్తం 100 శాతం సన్నబియ్యం కేటాయింపు అనగా 4307.669 మెట్రిక్ టన్నుల కేటాయింపు చేయటం జరిగింది.

# చిన్నగుడు మండలం ఎస్సైగా ప్రవిణ్



**మహుబుబాబాద్ రూరల్, తెలంగాణ సేన మార్చి :** చిన్న గూడూరు ఎస్.ఐ గా ప్రవిణ్ బాధ్యతలు చేపట్టి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐ పి ఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇవ్వడం జరిగింది ప్రవీణ్.

# ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో 121 దుర్గాలను అధిరోహించానంటున్న ఏడేళ్ల చిన్నారి

## ఏడేళ్ల వయసుకే 121 కోటలు ఎక్కిన శర్విక





మీరెప్పుడైనా ఒక దుర్గాన్ని (కోటను) ఎక్కడానికి వెళ్లినప్పుడు, రెండు జడలు వేసుకుని, ముళ్ల పొదలను తెంపుకుంటూ ముందుకు వెళ్తున్న చిన్నారి అక్కడ కనిపించిందంటే ఆమె పేరు శర్విక.ఏడేళ్ల ఆ బాలిక ఇప్పటికే 121 కోటలు ఎక్కేసింది. ఇదొక్కటే కాదు...'ఛత్రపతి శివాజీ మహరాజ్ కి జై' అనే నినాదాలతో మరిన్ని కోటలు ఎక్కడానికి సన్నద్ధమవుతోంది.ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ట్రెక్కింగ్‌కు క్రేజ్ పెరిగిపోయింది. మహారాష్ట్రలో చాలామంది పర్వతారోహకులు (ట్రెక్కర్లు) కనిపిస్తుంటారు. కానీ ఏడేళ్ల వయసున్న ట్రెక్కర్లు చాలా అరుదు.సహ్యాద్రి పర్వతాల్లోని 121 కోటల్లో ఆమె భారత జాతీయ జెండాను ఎగరేసింది. ఒక కోటను ఎన్నిసార్లు అధిరోహించినా, దాన్ని ఒక్కసారిగానే ఆమె పరిగణిస్తుంది.మహారాష్ట్రలో అత్యంత ఎత్తయిన శిఖరం ఎక్కిన అతి చిన్నవయస్కురాలు శర్విక జితేన్ మాత్రే. ఆమె పేరు మీద చాలా రికార్డులున్నాయి.ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, డైమండ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఓఎంజీ బుక్ ఆఫ్ రికార్డ్స్ వంటివాటిలో ఆమె పేరు నమోదయింది.రెండున్నరేళ్ల వయసులో శర్విక మొదటిసారి ఒక కోట ఎక్కింది. మహారాష్ట్రలో అధిరోహించడం కష్టంగా భావించే కోటల్లో పన్వెల్- కర్జాట్ దగ్గరలోని కల్వంటిన్ శుక్లా కోట ఒకటి. మహారాష్ట్ర నుంచి ఈ కోట ఎక్కిన మొదటి బాలిక శర్విక.మూడేళ్ల వయసులో ఆమె నాసిక్ జిల్లాలోని సల్హేర్ కోటను అధిరోహించింది. మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వతాల్లో అత్యంత ఎత్తయిన దుర్గం ఇదే.నాలుగేళ్ల వయసు రాకముందే కల్సుబాయ్ శిఖరాన్ని అధిరోహించింది. మహారాష్ట్రలో ఇదే ఎత్తయిన కొండ. నాలుగేళ్ల వయసులో ఆ చిన్నారి గుజరాత్‌లోనే ఎత్తయిన గిర్నార్ శిఖరాన్ని ఎక్కింది.ఏడేళ్ల వయసుకు శర్విక 121 కొండలను ఎక్కింది. వాటిలో ఎక్కువభాగం ఎక్కడానికి కష్టంగా ఉండేవి, దుర్భేధ్యమైనవే. మహారాష్ట్రలోని రాజ్‌గఢ్, రాయ్‌గఢ్ మొదలుకుని రోహిడా, పురందర్, కైలాస్‌గఢ్..ఇలా అనేకం ఆమె అధిరోహించిన దుర్గాల జాబితాలో ఉన్నాయి.

**రెండున్నరేళ్ల వయసులోనే కోట అధిరోహణ**

రెండున్నరేళ్ల వయసులో శర్విక మొదటిసారి రాయ్‌గఢ్ కోటను ఎక్కింది. తనకు ట్రెక్కింగ్ అంటే చాలా ఇష్టమని, శివాజీ మహరాజ్ కోటలు ఎక్కేవారని శర్విక బీబీసీతో చెప్పింది."శివాజీ మహరాజ్ కథలు వింటుంటే నాకు సంతోషంగా ఉంటుంది. ప్రత్యేక శక్తి వచ్చిన అనుభూతి కలుగుతుంది" అని శర్విక చెప్పింది.

**ఏడేళ్ల వయసులోనే ఎంతో మందికి రోల్ మోడల్**

ట్రెక్కింగ్‌కు వెళ్లినప్పుడు కొంతమంది ధైర్యం కోల్పోతారని, కానీ వారు శర్విక కోటను ఎక్కుతున్న విధానం చూస్తే, తాము కూడా కోట చివర వరకు ఎక్కడం మొదలుపెడతారని ఆమె తల్లిదండ్రులు చెబుతున్నారు."శర్విక కోట ఎక్కిన తర్వాత ఎవరో ఒకరు ఆమె వీడియో తీసి ఫేస్‌బుక్‌లో పోస్టు చేస్తారు. మేం అక్కడినుంచి ఇంటికి చేరుకునే సమయానికి ఆ వీడియో సోషల్ మీడియాలో వైరలవుతుంటుంది" అని ఆమె తండ్రి జితేన్ మాత్రే చెప్పారు.మొదటిసారి రాయ్‌గఢ్ కోట ఎక్కిన తర్వాత కోటలంటే తనకు అంతకంతకూ ఇష్టం పెరుగుతోందని శర్విక బీబీసీతో చెప్పారు.శర్విక తల్లిదండ్రుల పర్వతారోహకులు. వాళ్లిద్దరికీ ట్రెక్కింగ్ అంటే ఇష్టం. అలా పర్వతారోహణపై శర్వికకు కూడా ఆసక్తి పెరిగిందని ఆమె తల్లి అమృత మాత్రే చెప్పారు.

**చిన్నతనం నుంచి ఫోన్, టీవీకి ఆమడ దూరం**

శర్వికకు ఫోన్, టీవీ చూడాలన్న ఆలోచన ఉండదు. తల్లిదండ్రులు వాటి నుంచి ఆమెను దూరంగా ఉంచారు. శారీరక వ్యాయామం, బయటికెళ్లి ఆడుకోవడం శర్వికకు ఇష్టం.ట్రెక్కింగే కాకుండా ప్రస్తుతం రాక్ క్లైంబింగ్‌ను కెరీర్‌గా మార్చుకునేందుకు ప్రయత్నిస్తోంది శర్విక.కోటలు ఎక్కడం ఇప్పుడామెకు హాబీ అయింది. ఆమెకు, ఆమె కుటుంబానికి ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్న హాబీ ఇది.ఏడేళ్ల వయసుకే 121 కోటలు ఎక్కిన శర్విక.ప్రతి కోట నుంచి శర్విక మట్టి సేకరిస్తుంది. దాన్ని ఇత్తడి పాత్రలో దాస్తుంది. అది ఏ కోట నుంచి తెచ్చిందో దానిని పేరును ఆ పాత్ర మీద రాస్తుంది.తాను విన్న పూర్వీకుల కథలను ఆమె బీబీసీ బృందానికి చెప్పింది.ఆగ్రా కోట నుంచి శివాజీ మహరాజ్‌కు స్వేచ్ఛ లభించడం నుంచి హిర్కానీ సాహస కథలదాకా ఇందులో ఉన్నాయి. శివాజీ జీవిత విశేషాలకు సంబంధించిన పుస్తకాలు ఆమె దగ్గర ఉన్నాయి.

**రాక్ క్లైంబింగ్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలన్న ఆశయం**

శర్వికకు ట్రెక్కింగ్ అంటే చాలా ఇష్టం. అందుకే ఆమెకు రాక్ క్లైంబింగ్ నేర్పించాలని ఆమె తండ్రి నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఆమె కుటుంబం అలీబాగ్ నుంచి పుణెకు మకాం మార్చింది. రాక్ క్లైంబింగ్‌లో భారత్‌కు శర్విక ప్రాతినిధ్యం వహించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు."అలీబాగ్ చాలా బాగుంటుంది. కానీ, శర్విక కోసం ఇష్టం లేకపోయినా పుణెకు మారాం" అని శర్విక తండ్రి జితేన్ మాత్రే చెప్పారు.శర్విక చరిత్ర సృష్టిస్తుందని ఆమె కోచ్ అమోల్ జోగ్‌దండ్ విశ్వాసం వ్యక్తంచేశారు. శర్విక మొదటిసారి పైకి ఎక్కడం చూసినప్పుడు తాను నమ్మలేకపోయానని ఆయన అన్నారు. ఒక చిన్నారి అంత బాగా కోటలను ఎలా ఎక్కగలుగుతుందోనని ఆశ్చర్యపోయినట్లు ఆయన చెప్పారు.ప్రపంచ వేదికపై తన పేరు రాసుకోగల సామర్థ్యం ఆమెకుందని తనకు అనిపిస్తోందని అమోల్ తెలిపారు.

**'శివాజీ కోటలను పరిరక్షించాలి'**

శర్వికకు కోటలు ఎక్కడం ఇష్టం. అలాగే ట్రెక్కింగ్‌కు వెళ్లినప్పుడు చెత్త, ప్లాస్టిక్ బాటిళ్లు వంటివాటన్నింటినీ ఏరివేస్తుంది. ట్రెక్కింగ్ అయిపోయిన తర్వాత సేకరించిన వ్యర్థాలన్నింటినీ చెత్తబుట్టలో వేస్తుంది."కోటలను మరమ్మత్తు చేయడానికి, పరిరక్షించడానికి నేటి తరం చర్యలు తీసుకుంటే మహారాష్ట్ర కోటలు మళ్లీ పూర్వవైభవం సాధించడానికి ఎక్కువ రోజులు పట్టదు" అని శర్విక తండ్రి చెప్పారు.

# బ్రిటిషు వారికి క్షమాపణ చెప్పమని సావర్కర్‌ను గాంధీ కోరారా?





కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ జర్నలిస్టు అరుణ్ శౌరీ రాసిన 'ది న్యూ ఐకాన్ – సావర్కర్ అండ్ ది ఫ్యాక్ట్స్' అనే పుస్తకం ఇటీవల విడుదలైంది. ఈ పుస్తకంలో వీడీసావర్కర్ రచనలను, ఆయన వ్యక్తిత్వాన్ని అరుణ్ శౌరీ నిశితంగా సమీక్షించారు.సావర్కర్ రాసిన పత్రాలు, బ్రిటిషు రికార్డుల ఆధారంగా అరుణ్ శౌరీ ఈ పుస్తకాన్ని రాశారు

**బ్రిటిషు వారితో సావర్కర్**

వినాయక్ దామోదర్ సావర్కర్‌పై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. సావర్కర్‌ను దేశభక్తుడు, జాతీయవాది అని బీజేపీ పిలుస్తుండగా, కాంగ్రెస్ అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.సావర్కర్ గొప్ప హేతువాది అని, ఆ విషయంలో ఆయనను అభినందిస్తున్నట్లు అరుణ్ శౌరీ తెలిపారు."సావర్కర్ అనేక ఆచారాలను ప్రశ్నించారు, దానికి ఆయనను అభినందిస్తున్నాను. కానీ, ఆయన బ్రిటిషు వారికి సాయం చేశారు" అని అరుణ్ అన్నారు."జాతీయ స్థాయిలో స్వాతంత్ర్యం కోసం ఉద్యమం జరుగుతున్నప్పుడు బ్రిటిషు వారికి సావర్కర్ మద్దతుగా నిలిచారు. బ్రిటిషు వారికి రాజకీయంగా సహాయం చేస్తానని వాగ్దానం చేశారు" అని అరుణ్ శౌరీ చెప్పారు."సావర్కర్ బ్రిటిషు వారి షరతులను అవసరానికి మించి అంగీకరించారు. అవి ఆయనను జైలు నుంచి విడుదల చేయడానికి సంబంధించినవి కూడా కావు. సావర్కర్ వైస్రాయ్ లిన్‌లిత్‌గోను కలిసినప్పుడల్లా, ఆ సమావేశానికి సంబంధించిన పూర్తి రికార్డును లిన్‌లిత్‌గో లండన్‌కు పంపేవారు. ఆ రికార్డులలో 'సావర్కర్ నన్ను రెండుసార్లు వేడుకున్నారు' అని లిన్‌లిత్‌గో రాశారు" అని అరుణ్ తెలిపారు.

**సావర్కర్ క్షమాపణ**

సావర్కర్ రాసిన క్షమాపణలపై అనేక ఊహాగానాలు ఉన్నాయి. వాస్తవానికి, నాసిక్ కలెక్టర్ హత్యలో సావర్కర్ దోషిగా తేలారు. ఆయనపై 25 సంవత్సరాల చొప్పున రెండు వేర్వేరు శిక్షలు విధించారు.ఆ శిక్షను అనుభవించడానికి ఆయనను అండమాన్ (కాలాపానీ)కి పంపారు. జైలుకు వెళ్లిన తర్వాత సావర్కర్ బ్రిటిషు వారికి చాలా క్షమాపణ లేఖలు రాశారు. ఈ విషయంపై పలువురు సావర్కర్‌ను విమర్శించారు.అయితే, బ్రిటిషు వారికి క్షమాపణ చెప్పడాన్ని సావర్కర్, ఆయన మద్దతుదారులు సమర్థించుకున్నారు.అది తమ వ్యూహంలో భాగమన్నారు. దీంతో కొన్ని రాయితీలు పొందవచ్చన్నారు. సావర్కర్ ఇచ్చిన ఈ వివరణను అరుణ్ శౌరీ తన పుస్తకంలో ప్రస్తావించారు.సావర్కర్ క్షమాపణలను శివాజీ వంటి వ్యూహాలుగా అరుణ్ శౌరీ భావించడం లేదు."శివాజీకి (ఔరంగజేబు లేదా ఆయన సైన్యం వల్ల) ఎప్పుడు ఇబ్బందులు ఎదురైనా, దక్షిణాదిని గెలవడానికి సహాయం చేస్తానని ఔరంగజేబుకు ఉత్తరం రాసేవారు. ఔరంగజేబు అక్కడి నుంచి వెళ్లిన వెంటనే, శివాజీ మళ్లీ తన పని తాను చేసుకునేవారు. కానీ, సావర్కర్ బ్రిటిషు వారి వద్ద శివాజీ వ్యూహాన్ని అనుసరించారా? అంటే కచ్చితంగా కాదు. ఆయన బ్రిటిషు వారికి సాయం చేస్తూనే ఉన్నారు" అని అరుణ్ తెలిపారు.



**క్షమాపణ కోరమని గాంధీజీ అడిగారా?**

సావర్కర్ దుష్ప్రచారాలకు బాధితుడని 2021లో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ బహిరంగ వేదికపై వ్యాఖ్యానించారు. గాంధీజీ కోరిక మేరకే సావర్కర్ క్షమాపణలు రాశారని ఆయన ఆరోపించారు.దీనిపై అరుణ్ శౌరీ మాట్లాడుతూ "1910లో సావర్కర్‌ని దోషిగా నిర్ధరించిన విషయం ఆయనకు (రాజ్‌నాథ్‌సింగ్‌కు) తెలియకపోవచ్చు. జైలు శిక్ష అనుభవించేందుకు సావర్కర్‌ను అండమాన్‌కు పంపారు. అయితే, ఆయన రెండు నెలల్లోనే క్షమాపణ చెప్పారు. ఆ తర్వాత అనేక క్షమాపణ లేఖలు రాశారు. ఆ సమయంలో గాంధీ దక్షిణాఫ్రికాలో (1910–11) ఉన్నారు. 1915లో గాంధీ భారతదేశానికి తిరిగి వచ్చారు. సావర్కర్ అప్పటికే నాలుగేళ్లు జైలులో ఉన్నారు, ఐదు క్షమాపణలు దాఖలు చేశారు" అని అన్నారు.శౌరీ వివరిస్తూ "రాజకీయ ఖైదీలందరికీ బ్రిటిషు వారు సాధారణ క్షమాభిక్షప్రకటించినప్పుడు సావర్కర్ పేరును అందులో చేర్చలేదు. దీంతో సావర్కర్ తమ్ముడు నారాయణ్ గాంధీజీ సలహా కోరారు. దీంతో సావర్కర్ తన పిటిషన్‌లో తాను రాజకీయ ఖైదీ అని రాస్తే, అప్పుడు ఆయన కూడా క్షమాభిక్ష పరిధిలోకి వస్తారని గాంధీజీ సూచించారు. సావర్కర్ అదే చేశారు. ఆయనతో పాటు జైలులో ఉన్న తన సోదరులు భారతదేశంలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకం కాదని హామీ ఇచ్చారు" అని తెలిపారు.

**గాంధీజీకి మిత్రుడా?**

1948లో మహాత్మాగాంధీ హత్యకు గురైన ఆరో రోజున, ఈ హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై సావర్కర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, ఫిబ్రవరి 1949లో ఆయన నిర్దోషిగా విడుదలయ్యారు.సావర్కర్ ప్రకారం, ఆయన ఒకప్పుడు గాంధీజీకి స్నేహితులు. ఇంతకీ గాంధీజీతో సావర్కర్‌కు ఎలాంటి సంబంధం ఉండేది. ఇద్దరూ స్నేహితులేనా?ఈ ప్రశ్నకు అరుణ్ శౌరీ సమాధానమిస్తూ "అస్సలు కాదు. నిజానికి గాంధీజీని సావర్కర్ అసహ్యించుకున్నారు. గాంధీజీని ఆయన మూరు?డు, పిచ్చివాడనేవారు. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి అంటుండేవారు. 'నడిచే ప్లేగు' అనేవారు" అని తెలిపారు.

**'హిందుత్వ నుంచి హిందూమతాన్ని కాపాడాలి'**

సావర్కర్ 1923లో 'హిందుత్వ – ఎవరు హిందువు?' అనే పుస్తకం రాశారు. ఇందులో ఆయన తొలిసారిగా హిందుత్వను రాజకీయ సిద్ధాంతంగా ఉపయోగించుకున్నారు.దీనిపై అరుణ్ శౌరి స్పందిస్తూ "సావర్కర్ తను రాసిన పుస్తకంలో హిందుత్వ, హిందూయిజం చాలా భిన్నమైనవని రాశారు" అని తెలిపారు.హిందూమతాన్ని హిందుత్వనుంచి కాపాడాలని శౌరీ 'ది న్యూ ఐకాన్ – సావర్కర్ అండ్ ది ఫ్యాక్ట్స్' పుస్తకంలో విజ్ఞప్తి చేశారు."సావర్కర్ ఆశించిన హిందుత్వం వస్తే ఇక మనది భారతదేశం కాదు, పాకిస్తాన్‌గా మారుతుంది. అది 'కాషాయరంగులోని ఇస్లామిక్ రాజ్యం' అవుతుంది" అని శౌరీ అభిప్రాయపడ్డారు."సావర్కర్ హిందుత్వం క్రూరత్వాన్ని, ద్వేషాన్ని బోధిస్తుంది. ఒక సమాజం అటువంటి విలువలను అవలంబిస్తే హిందూ మతం ఎక్కడ మిగులుతుంది?" అని అరుణ్ శౌరీ ప్రశ్నించారు.

# ఫాల్స్ కిల్లర్ వేల్స్: ఇవి ఒడ్డుకు ఎందుకు వచ్చాయి, వీటిని కాల్చి చంపాలని ఎందుకనుకుంటున్నారు?



ఆస్ట్రేలియాలోని టాస్మానియా దీవిలో ఓ మారుమూల తీరం వద్ద పెద్ద ఎత్తున చిక్కుకుపోయి అవస్థ పడుతున్న 90 'ఫాల్స్ కిల్లర్ వేల్స్'కు కారుణ్య మరణం ప్రసాదించాలని అధికారులు నిర్ణయించారు. 'ఫాల్స్ కిల్లర్ వేల్స్' అనేవి డాల్ఫిన్ జాతికి చెందిన జంతువులు.సంక్లిష్ట పరిస్థితుల కారణంగా వీటిని కాపాడటం అసాధ్యమని అక్కడికి చేరుకున్న నిపుణుల బృందం చెప్పింది.టాస్మానియా దీవి వాయువ్య మూలన ఉన్న ఆర్థర్ నది ఒడ్డుకు 157 'ఫాల్స్ కిల్లర్ వేల్స్' కొట్టుకు వచ్చాయి. అక్కడికి చేరిన కొద్దిసేపటికే 67 చనిపోయాయి. దీంతో మిగిలిన 90 'ఫాల్స్ కిల్లర్ వేల్స్'కు కారుణ్యమరణం ప్రసాదించాలని అధికారులు నిర్ణయించారు.టాస్మానియాలో ఇటీవల సంవత్సరాలలో తిమింగలాలు కొట్టుకొచ్చిన సంఘటనలు చాలానే చోటుచేసుకున్నాయి. 2020లో ఇక్కడ భారీ సంఖ్యలో తిమింగలాలు కొట్టుకు వచ్చాయి. కానీ, గడిచిన 50 ఏళ్లలో 'ఫాల్స్ కిల్లర్ వేల్స్' ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడూ కొట్టుకు రాలేదు.

**6 మీటర్లు, 1.5 టన్నుల బరువు**

'ఫాల్స్ కిల్లర్ వేల్స్' సాంకేతికంగా ప్రపంచంలోనే అతిపెద్ద డాల్ఫిన్ జాతికి చెందినది. ఓర్కా(కిల్లర్ వేల్)తో దగ్గరి పోలికలు ఉంటాయి. ఇవి 6 మీటర్లు (19 అడుగులు) వరకు పెరుగుతాయి. 1.5 టన్నుల బరువు ఉంటాయి.ఈ 'ఫాల్స్ కిల్లర్ వేల్స్' ఇప్పటికే తీరం వద్ద 24 నుంచి 48 గంటలుగా ఉన్నాయని, ఇవి తీవ్ర ఒత్తిడిలో ఉన్నాయని అధికారులు బుధవారం చెప్పారు.తన కుమారుడు రాత్రి వేళ షార్క్ చేపల వేటకు వెళ్లిన సందర్భంలో ఒడ్డుకు కొట్టుకువచ్చిన ఫాల్స్ కిల్లర్ వేల్స్ గుంపును గమనించి తనకు చెప్పడంతో బుధవారం ఉదయం అక్కడకు వెళ్లినట్టు స్థానిక నివాసి జోసెలిన్ ఫ్లింట్ ఆస్ట్రేలియన్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌కు చెప్పారు.'అక్కడ వాటి కళ్లు సాయం చేయమని అభ్యర్థిస్తున్నట్టుగా కనిపించాయి" అని చెప్పారు."నిజంగా అది చాలా భయంకరమైనది" అని ఆయన చెప్పారు.

**ఎందుకు చంపుతున్నారు?**

'ఫాల్స్ కిల్లర్ వేల్స్' చిక్కుకున్న ప్రాంతం లాన్‌సెస్టన్ సిటీకి 300 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రదేశానికి దారీతెన్ను లేదని, సరైన రవాణా సదుపాయాలు లేవని, రక్షణ పరికరాలను తరలించడం సాధ్యమయ్యే పని కాదని సముద్ర జీవశాస్త్రవేత్త క్రిస్ కర్లియన్ మీడియాకు చెప్పారు. ఇది అత్యంత క్లిష్టమైన ప్రాంతమని ఆయన చెప్పారు."ఈ ప్రాంతానికి ఉన్న మార్గం నిటారుగా రాళ్లతో ఉంటుంది. ఆ దారిలో ఒకే వాహనం వెళుతుంది. అక్కడ, నాలుగు చక్రాల వాహనాలు లభిస్తాయి కానీ, పెద్దగా ఉండవు" అని తెలిపారు.'ఫాల్స్ కిల్లర్ వేల్స్'ను ఒడ్డు నుంచి తిరిగి సముద్రంలోకి పంపేందుకు అనువైన వాతావరణ పరిస్థితులు లేవు. అధికారులు ఓ రెండింటిని సముద్రంలోకి పంపడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.ఎగసిపడే అలలను దాటి ఇవి ఈత కొట్టలేవు, అందుకే అవి వెనక్కు కొట్టుకువచ్చేస్తున్నా యని టాస్మానియా ఉద్యానవనాలు, వన్యప్రాణి సేవలకు చెందిన షెల్లీ గ్రహం చెప్పారు.మరో రెండురోజులపాటు వాతావరణం ఇలాగే ఉంటుందనే అంచనాల నడుమ పశువైద్య నిపుణులు వీటికి కారుణ్య మరణం ప్రసాదించాలనే కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నారు."ఇవి ఇక్కడ ఎంత ఎక్కువసేపు ఉంటే అంత ఎక్కువ బాధను అనుభవిస్తాయి. ప్రత్యామ్నాయ పద్ధతులన్నీ విఫలమయ్యాయి. కారుణ్యమరణమనేది చివరి ఎంపిక" అని డాక్టర్ కార్లైన్ చెప్పారు.వీటిని కాల్చి చంపే పని బుధవారం మొదలై గురువారం కూడా కొనసాగుతుందని చెప్పారు.

# ఇష్టం లేని పేరు మార్చుకోవడం ఎలా, చట్టపరమైన ప్రక్రియలు ఏంటి?



చాలామంది రకరకాల కారణాల రీత్యా తమ పేరు మార్చుకుంటూ ఉంటారు. కొందరికి చిన్నప్పుడు పెట్టిన పేరు నచ్చక, మరికొందరికి సర్టిఫికెట్లలో పేరు, తమ పేరు వేరు వేరుగా ఉన్నందున, ఇంకొందరు జాతకం ప్రకారం, మరికొందరు సంఖ్యాశాస్త్రం మేరకు, కొందరు పెళ్ళయ్యాక, విడాకుల తరువాత, మతం మార్చుకున్నప్పుడు, తమ పేర్లపై సమాజంలో ఉన్న వ్యతిరేకత కారణంగా, ఇలా అనేక కారణాలతో పలువురు తమ పేర్లను మార్చుకుంటూ ఉంటారు.అయితే, పేరు మార్చుకోవడం అనేది ప్రాథమిక హక్కే అయినప్పటికీ, అది పరిమితులతో కూడిందని, దీనికోసం కచ్చితంగా చట్టపరమైన నిబంధనలకు కట్టుబడి ఉండాలని అలహాబాద్ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనంలోని చీఫ్ జస్టిస్ అరుణ్ బన్సాలి, జస్టిస్ క్షితిజ్ శైలేంద్ర స్పష్టం చేసినట్లు లా ట్రెండ్ పేర్కొంది. దీనిలో సివిల్ కోర్టు డిక్లరేషన్ తప్పనిసరిగా కావాలని తెలిపింది.

తన పేరును షానవాజ్ నుంచి మొహమ్మద్ సమీర్‌రావుగా మార్చాలని కోరుతూ ఆ వ్యక్తి పిటిషన్ వేశారు.అయితే, అసలు చట్టబద్ధంగా పేరు మార్చుకోవాలంటే ఎలా..? ఏయే న్యాయ ప్రక్రియలను అనుసరించాలి..? రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ కింద పేరు మార్చుకునే వీలుంటుంది..? పేరు మార్చుకున్న తర్వాత ఎక్కడెక్కడ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది..?

పేరు మార్చుకోవడం ఎలా?

భారత్‌లో పేరు మార్చుకోవడానికి కచ్చితంగా న్యాయ, అధికారిక ప్రక్రియలను అనుసరించాలి.ముందుగా పేరు మార్చుకోవాలనుకోవడానికి కారణమేంటో చెప్పాల్సి ఉంటుంది.ప్రస్తుత పేరు, కొత్త పేరు, పేరు ఎందుకు మార్చుకోవాలనుకుంటున్నారు, ఇతర వివరాలు తెలుపుతూ న్యాయవాది సాయంతో స్టాంప్ పేపర్‌పై అఫిడవిట్‌ను సిద్ధం చేసుకున్న తర్వాత, ఆ అఫిడవిట్‌ను నోటరీ చేయించుకోవాలి. ఇద్దరు సాక్షులతో సంతకం చేయించాలి. ఆ డాక్యుమెంట్‌పై అధికారిక స్టాంప్ ఉండాలని ఇండియా లా ఆఫీసెస్ డాట్ కామ్ పేర్కొంది.ప్రస్తుత పేరు, కొత్త పేరు, పేరు మార్పుకు గల కారణాలు తెలుపుతూ వార్తా పత్రికలో దరఖాస్తుదారు ప్రకటన ఇవ్వాల్సి ఉంటుంది.ఆ తర్వాత గెజిట్ నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. అవసరమైన డాక్యుమెంట్లు, న్యూస్‌పేపర్ క్లిపింగ్స్, అఫిడవిట్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లికేషన్‌కు పంపాలి. పేరు మార్చుకునేందుకు అవసరమయ్యే లీగల్ వెరిఫికేషన్‌కు గెజిట్ నోటిఫికేషన్ అదనపు లేయర్ లాంటిది.ఒకవేళ విదేశాల్లో నివసించే భారతీయులు పేరు మార్చుకోవాలంటే, సంబంధిత భారత రాయబార కార్యాలయం, ఇండియన్ హై కమిషన్ ధ్రువీకరించిన డీడ్‌ను పబ్లికేషన్ డిపార్ట్‌మెంట్‌కు పంపాలి.అలాగే, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లికేషన్ నిర్దేశించిన ప్రింటింగ్ వివరాలను కూడా ఒక తెల్లని కాగితంపై టైప్ చేసి, పాత పేరుతో సంతకం చేసి, రెండు సాక్షి సంతకాలను పెట్టించి, సాఫ్ట్ కాపీతో పాటు పంపించాలి.పేరు మార్పుకు ప్రింటింగ్ చార్జీలు కూడా చెల్లించాలి. మేజర్ లేదా ప్రభుత్వ ఉద్యోగి అయితే పేరు మార్పు కోసం రూ.1100 చెల్లించాలి. విదేశాల్లో నివసించే భారతీయులు అయితే రూ.3,500 చెల్లించాలి.దరఖాస్తుదారు పెట్టుకున్న అప్లికేషన్‌తో అధికారి సంతృప్తి చెందితే, అధికారిక రికార్డులలో కొత్త పేరుతో ఆ వ్యక్తి పేరును రికార్డు చేస్తారు. గెజిట్ నోటిఫికేషన్ సాయంతో ఆ వ్యక్తి తన కొత్త పేరును ప్రభుత్వం జారీ చేసిన అధికారిక డాక్యుమెంట్లలో అప్‌డేట్ చేసుకోవచ్చు.అయితే, పేరు మార్చుకోవాలనుకునే వ్యక్తి మైనర్ అయితే, తల్లిదండ్రులు అఫిడవిట్ చేయించి, ఈ న్యాయ ప్రక్రియను పూర్తి చేయాలి.

**పేరు మార్పుకు కావాల్సిన పత్రాలు**

**అప్లికేషన్ ఫామ్**

**రెండు ఇటీవల పాస్‌పోర్టు సైజు ఫొటోగ్రాఫ్‌లు**

**గెజిటెడ్ ఆఫీసర్ జారీ చేసిన పౌరసత్వ పత్రం**

**పేరు ఎందుకు మార్చుకోవాలనుకుంటున్నారో తెలుపుతూ అఫిడవిట్**

**గెజిటెడ్ ఆఫీసర్ సంతకంతో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకున్న సర్టిఫికేట్లు**

**గత ఐదేళ్లలో తనపై ఎలాంటి కేసులు లేవని తెలుపుతూ ఇచ్చే పోలీసు సర్టిఫికేట్**

**ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ వంటివి సమర్పించాలి.**

**పేరు మార్పును ఎక్కడెక్కడ అప్‌డేట్ చేసుకోవాలి?**

**ఒకసారి పేరు మార్చుకున్న తర్వాత వెంటనే పాన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, బ్యాంకు పాస్‌బుక్ వంటి కీలక డాక్యుమెంట్లలో కొత్త పేరును అప్‌డేట్ చేసుకోవాలి.ఈ అన్ని డాక్యుమెంట్లలో పేరును అప్‌డేట్ చేసుకోవడం మీ వ్యక్తిగత, వృత్తి జీవితానికి అత్యంత కీలకం.**

**1. ఎలాంటి ఇబ్బందులు వస్తాయి? పేరు మార్పు ప్రక్రియలో ఎలాంటి నిబంధనలు, ఇబ్బందులు ఎదురవుతాయి?**

పేరు మార్చుకునేటప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా, కొత్త పేరును అధికారికంగా గుర్తించేందుకు అవసరమైన ధృవపత్రాలు సేకరించాలి. గెజిట్ నోటిఫికేషన్, ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ ఖాతా, విద్యా ధృవ పత్రాలు, ఆస్తి పత్రాలు మొదలైన వాటిని నవీకరించాలి.కొన్ని సందర్భాల్లో, పేరు మార్పు ప్రక్రియ సమయంలో అనుమానాస్పద లావాదేవీలతో సంబంధముందని భావించి పోలీస్ వెరిఫికేషన్ కూడా కావొచ్చు.పాత పేరుతో ఉన్న ఒప్పందాలు, బ్యాంక్ రుణాలు, లీగల్ కేసులు ఉంటే, వాటిని అప్‌డేట్ చేయడం అవసరం.ఇతర డాక్యుమెంట్స్ మారడానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంటుంది. నోటరీ అఫిడవిట్, వార్తాపత్రికలో ప్రకటన వంటి నిబంధనలు పాటించాలి.కొన్ని ప్రభుత్వ విభాగాలు పేరుమార్పును వెంటనే అంగీకరించకపోవచ్చు, ఎటువంటి సందేహాలు లేకుండా సరైన ఆధారాలు సమర్పించాల్సి వస్తుంది.

**2. దరఖాస్తును ఎప్పుడు తిరస్కరిస్తారు?**

పేరు మార్పు దరఖాస్తు కొన్ని కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుంది. సమర్పించిన పత్రాలలో తప్పులు, అస్పష్టతలు లేదా సరైన ఆధారాలు లేకపోతే అభ్యర్థన తిరస్కరిస్తారు.నోటరీ అఫిడవిట్, గెజిట్ నోటిఫికేషన్ లేదా వార్తాపత్రిక ప్రకటన లేకపోతే అనుమతించరు.న్యాయపరమైన సమస్యలు, బ్యాంకు రుణాలు, క్రిమినల్ కేసులు లేదా ఇతర లీగల్ ఇష్యూలు ఉన్నప్పుడు అప్లికేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశముంది.ప్రభుత్వ నియమాలు, విధానాలకు విరుద్ధంగా ఉంటే లేదా మార్పు అనుమతించని పేరును అభ్యర్థిస్తే కూడా దరఖాస్తును అంగీకరించరు.అదనపు పరిశీలన అవసరమైన సందర్భాల్లో సరైన సమాధానాలు లేకపోతే తిరస్కరణకు గురవుతుంది.

**3. పేరు మళ్లీ మార్చుకోవచ్చా?**

ఒకసారి చట్టబద్ధంగా పేరు మార్చుకున్న తర్వాత, అవసరమైతే మళ్లీ పేరు మార్చుకోవచ్చు. అయితే, ఇది మొదటిసారి మార్చుకున్న దానికంటే మరింత జాగ్రత్తగా చేయాల్సిన ప్రక్రియ అవుతుంది.పునఃమార్పు కోసం గెజిట్ నోటిఫికేషన్, నోటరీ అఫిడవిట్, వార్తాపత్రిక ప్రకటన మళ్లీ ఇవ్వాలి. పేరు వరుసగా మార్చుకోవడంపై అధికారులు అనుమానం వ్యక్తం చేసే అవకాశముంది. అందుకే సరైన కారణాలు చూపించాలి.బ్యాంకింగ్, ఆస్తి, విద్య, పాస్‌పోర్ట్ సంబంధిత వ్యవహారాల్లో ముందుగా మార్పును అంగీకరించడంలో కొన్ని పరిమితులు ఉండొచ్చు. గత మార్పుల గురించి పూర్తి వివరాలతో సరైన ఆధారాలు సమర్పిస్తే మళ్లీ పేరు మార్చుకోవచ్చు.

**4. పేరు అప్‌డేట్‌కు టైమ్ లిమిట్ ఉంటుందా?**

గెజిట్‌లో పేరు మార్చుకున్న తర్వాత విద్యా సర్టిఫికేట్లలో పేరు అప్‌డేట్ చేసుకోవడానికి అధికారికంగా ప్రత్యేకమైన టైమ్ లిమిట్ అనేది లేదని సాధారణంగా భావిస్తారు.అయితే, ప్రతి విద్యా బోర్డు లేదా యూనివర్శిటీ తమ విధానాల ప్రకారం మార్పు దరఖాస్తులకు గడువును నిర్ణయించే అవకాశం ఉంది.కొన్ని సంస్థలు పరీక్ష పూర్తయిన కొన్ని సంవత్సరాల లోపల మాత్రమే పేరు మార్పును అనుమతిస్తాయి, మరికొన్ని మాత్రం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఇస్తాయి.మార్పు కోసం గెజిట్ నోటిఫికేషన్, నోటరీ అఫిడవిట్, పాత, కొత్త పేరు ఆధారాలతో పాటు విద్యా సంస్థ నిర్దేశించిన ఫీజు చెల్లించాలి.నిర్దిష్ట సమయం ఉన్నదో లేదో తెలుసుకోవడానికి సంబంధిత బోర్డు లేదా యూనివర్శిటీ అధికారిక నిబంధనలను పరిశీలించడం మంచిది.

**5. సివిల్ కోర్టు డిక్లరేషన్ ఎప్పుడు అవసరం ?**

సివిల్ కోర్టు డిక్లరేషన్ ప్రధానంగా ఏదైనా హక్కు లేదా హోదా నిర్ధరణ అవసరమైనప్పుడు అవసరం పడుతుంది.ప్రత్యేకంగా, పేరు మార్పు లేదా సంతానం గుర్తింపు వంటి లీగల్ అంశాలలో అధికారిక ధృవీకరణ అవసరమైనప్పుడు దీనిని కోరవచ్చు.ఆస్తి హక్కుల వివాదాలు, వారసత్వ హక్కులు, ఒప్పంద చట్టబద్ధతను నిర్ధారించుకోవడం, లేదా రికార్డులలో తప్పుగా నమోదైన వివరాలను సరిచేయించుకోవడానికి కూడా కోర్టు డిక్లరేషన్ తీసుకోవాల్సి వస్తుంది.కొన్ని సందర్భాల్లో, ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థలు పేరు మార్పు లేదా ఇతర హక్కుల నిర్ధరణకు గెజిట్ నోటిఫికేషన్‌తో పాటు కోర్టు డిక్లరేషన్ కూడా తప్పనిసరిగా కోరవచ్చు.అప్లికేషన్ తిరస్కరణ లేదా లీగల్ సమస్యలు ఉన్నప్పుడు కోర్టు ద్వారా అధికారిక నిర్ధారణ పొందడం అవసరం అవుతుంది.

**6. రాజ్యాంగం ఏం చెబుతోంది?**

పేరు మార్చుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని న్యాయవాదులు చెబుతున్నారు.భారత రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ 19(1)(ఏ), 21, 14 ప్రాథమిక హక్కుల కింద భారతీయ పౌరులు తమ పేరును మార్చుకోవచ్చని అలహాబాద్ సింగిల్ బెంచ్ ఇచ్చిన కోర్టు తీర్పులో పేర్కొంది.అయితే, అలహాబాద్ డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పులో మాత్రం ప్రాథమిక హక్కులకు కూడా పరిమితులు ఉన్నాయని తెలిపింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) వాక్ స్వాతంత్ర్యం, 21వ ఆర్టికల్ వ్యక్తిగత స్వేచ్ఛను, 14వ ఆర్టికల్ సమానత్వ హక్కును భారతీయ పౌరులకు అందిస్తాయి.

## మాకు కొలువులు ఇప్పించండి!

కొలువుల కోసం నిరుద్యోగ యువకులమైన మేము ఎవరేం చెప్పినా నమ్మినాం. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కూడా నమ్మినం. రాష్ట్రవ్యాప్తంగా ఊరూరా తిరిగి 'చేయి గుర్తుకు ఓటు వెయ్యి'మని రెండు చేతులెత్తి ప్రజలను వేడుకున్నాం, వారిని ప్రాధేయపడ్డాం. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందో, రాదో అన్న అనుమానం సొంత పార్టీ నేతల్లోనే ఉండేది. కానీ, ఆ సమయంలో నిరుద్యోగులంతా ఏకమై ఆ పార్టీకి మద్దతునిచ్చి అధికారంలోకి వచ్చేలా కృషిచేశాం. ఇది నిరుద్యోగుల ప్రభుత్వమని, మా ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగులదే పెద్ద చేయి అని సంబురపడ్డాం. ఇక మాక్కూడా కొలువులు దక్కుతాయనే నమ్మకం పెరిగింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా జాబ్ క్యాలెండర్ ప్రకటించి దాని ద్వారా ఏటా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసుకుందామని ప్రభుత్వం ప్రకటిస్తే మా ఆశలకు రెక్కలు తొడిగాయి. స్వయంగా రాహుల్ గాంధీ 'ఇది నా గ్యారెంటీ' అని హామీ ఇవ్వడం, 'ఈ హామీలు అమలు చేయకపోతే మాపై పోరాడండి' అని ప్రియాంక గాంధీ చెప్పడంతో మాకు కొండంత భరోసా కలిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కూడా 'మా ప్రభుత్వం నిరుద్యోగుల ప్రభుత్వం' అని చెప్పడంతో కాంగ్రెస్ మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వమనుకున్నాం. ఆ మాట నిరుద్యోగుల్లో ఆత్మైస్థైర్యాన్ని పెంచింది. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగా చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ అమలుచేసి ఏటా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తుందనే నమ్మకం పెరిగింది. మేము అనుకున్నట్టుగానే పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలను శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందీగా జాబ్ క్యాలెండర్ అమలుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. టీజీపీఎస్సీ చైర్మన్ పదవీ కాలం పూర్తి కాకముందే కొత్త చైర్మన్‌ను నియమించడంతో నిరుద్యోగుల ఆశలకు రెక్కలు తొడిగాయి. కోచింగ్ సెంటర్ల దోపిడీ నుంచి గ్రామీణ పేద విద్యార్థులకు ఇక విముక్తి కలుగుతుందని సంతోషపడ్డాం. తల్లిదండ్రులకు లక్షల కోచింగ్ ఫీజు భారం తగ్గిందని ఊపిరి పీల్చుకున్నాం. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టు ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తుందని ఎదురుచూస్తున్నాం. కానీ, ఆ హామీ ఇంకా అమలు కావడం లేదు. అంతేకాదు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత నాణ్యమైన కోచింగ్‌ను అందిస్తుందని ఆశపడ్డాం.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్వయంగా అశోక్‌నగర్ వచ్చి నిరుద్యోగుల బాధలను కండ్లారా చూసి చలించిపోయి, ఏడాది తిరిగేలోగా ఉద్యోగాల భర్తీ, చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్, 25 వేల టీచర్ ఉద్యోగాలతో మెగా డీఎస్సీ, రూ.4 వేల నిరుద్యోగభృతి, పరీక్ష ఫీజులు వసూలు చేయబోమని, లైబ్రరీలను అభివృద్ధి చేస్తామని, పరీక్ష పరీక్షకు తగినంత సమయం ఇస్తామంటూ అనేక హామీలు ఇవ్వడంతో మాకు మంచిరోజులు వచ్చాయనుకున్నాం. ఇగ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది కాబట్టి మాకు కొలువుల పండుగే అనుకున్నాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత కేవలం 12 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 2 లక్షల ఉద్యోగాలను ఎప్పుడు భర్తీ చేస్తుందో అర్థం కావడం లేదు.నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం కాంగ్రెస్ పార్టీకి సరికాదు. అంతేకాదు, ఈ ప్రజా ప్రభుత్వ గౌరవాన్ని పెంచదు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచబోతున్నదని వార్తలు వస్తున్నాయి. దీంతో నిరుద్యోగుల్లో నిరాశ ఆవహించింది. ఒక వేళ ఆ నిర్ణయం అమల్లోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్టే. నిరుద్యోగులంటే నిరక్షరాస్యులు కాదనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని, మరుసటి నాడే భర్తీ చేసేలా కృషిచేయాలి. ప్రభుత్వం ఇచ్చే వందల ఉద్యోగాలకు లక్షలమంది నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పరిమితంగానే ఉంటాయి. కాబట్టి, ప్రైవేట్ ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చే కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వం రాయితీలు ప్రకటించాలి. ప్రోత్సాహకాలను అందించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నియామకాల కోసం కాబట్టి, ప్రైవేటు ఉద్యోగాల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి.పరిశ్రమలకు కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి, నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యాలను అందివ్వాలి. అందుకు తగ్గట్టుగా ప్రతి మండలంలో శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేయాలి. పరిశ్రమలు కోరుకుంటున్నట్టు, పారిశ్రామిక అవసరాలు తీర్చేలా విద్యావ్యవస్థను సమూలంగా మార్చాలి. ముఖ్యమంత్రి ప్రతి నెల ఏదో ఒక యూనివర్సిటీని తప్పకుండా సందర్శించాలి. 30 లక్షల నిరుద్యోగుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని ఏటా బడ్జెట్‌లో 3 శాతం నిధులను ప్రత్యేకంగా కేటాయించాలి. నిరుద్యోగ యువతీ, యువకులకు వ్యాపారం చేసుకునేందుకుగాను ప్రభుత్వం ఉదారంగా రుణాలను అందించినప్పుడే కొలువుల తెలంగాణ అవతరిస్తుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# రాబడిపై దాడి, మళ్లీ అదే గారడీ!




గవర్నమెంటే గండమయ్యాక, దాని నెత్తి మీదున్న గంపలో ఏముంటుందో ప్రజలకు తెలియదా? అందుకే, నేటి నుంచి బడ్జెట్ సమావేశాలు మొదలవుతున్నా, మొహం అటువైపు పెట్టేవారే లేరెవ్వరు. నిజానికి బడ్జెట్ సమావేశాలకు మూడు, నాలుగు నెలల ముందునుంచే వివిధ వర్గాలు నిధుల కేటాయింపుల కోసం మంత్రి మండలికి దరఖాస్తుల దండలేసేవి.కానీ, 'ఉండబట్టలేక ఓటేస్తే/ ఉన్న బట్టా లాక్కున్నట్టు' అని అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టుగా, ఏడాదిన్నర నుంచి హస్తం సర్కార్ అన్నీ లాగేసుకున్నాక, సర్కారు వారి వరాల కోసం ఆశపడే వెర్రివాళ్లు ఇంకా ఉంటారా? అందుకే, ఇందిరమ్మ సర్కార్ బీరువాలోకి కన్నేసే ఆలోచన కలలో కూడా ఎవరికీ లేకుండా పోయింది.వాస్తవానికి ఏడాదిన్నర కిందటి దాకా కేవలం అవగాహనపరులే కాదు, ఆశా జీవులందరికీ మార్చి నెలపై ఎంతో ఆసక్తి ఉండేది. వర్షాకాల, శీతకాల శాసనసభ, మండలి సమావేశాల కంటే, పద్దును ప్రజల ముందుంచే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపైనే కొన్నిరోజుల ముందు నుంచే జనంలో జోరైన చర్చలు నడిచేవి. మీడియా కూడా గత బడ్జెట్‌లో వివిధ రంగాలకు జరిపిన కేటాయింపులు, వాస్తవ ఖర్చులు, అంచనాలు, ఖర్చులకు మధ్య ఫలితాలు, తదితర వాస్తవాలపై లోతైన కథనాలను ప్రసారం చేసేది. నిజానికి గతంలో ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ దురంధరులు, ఘనాపాటీలెందరో చట్టసభ సభ్యులుగా ఉన్నప్పటికీ, మిగతా సభాసమావేశాలు ఆకర్షించినంతగా బడ్జెట్ సెషన్‌లు సామాన్యుల దృష్టిని ఆకట్టుకోకపోయేటివి. ప్రజల అనుభవంలో ప్రతిఫలించని, అసలు వారికి అర్థమే కానీ అంకెల విన్యాసాలుగా బడ్జెట్ సమావేశాలుండేవి. సర్కార్ వారి ఆదాయ, వ్యయాల ప్రణాళికలు బేతాళ మాంత్రికుడి చిక్కు ప్రశ్నల్లా అందరినీ బెదరగొట్టేవి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల బడ్జెట్‌ల విశ్లేషణ ఆర్థికరంగ నిపుణుల సంబంధిత వ్యవహారంగా అందరూ భావించేవారు.కానీ, 2001లో టీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత అసెంబ్లీ సమావేశాల నిర్వహణలో బడ్జెట్ సెషన్స్ ప్రాధాన్యమే పూర్తిగా మారిపోయింది. ఊకదంపుడు ఉపన్యాసాలు, స్వోత్కర్షలు, పాండిత్య ప్రదర్శనలు, కొటేషన్లు, కొర్రీలు, వేళాకోళాల వాదోపవాదాల స్థానంలో, వివేకవంతమైన విశ్లేషణ, వివక్షపై లోతైన అన్వేషణ మొదలైంది. ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల్లో పాలకుల పక్షపాతం, రాబడి, వ్యయాల వ్యత్యాసం వెనుక రాజకీయ కనికట్టును కేసీఆర్ కుండబద్దలు కొటినట్టుగా తేటతెల్లం చేయడంతో, విత్త విధానంపై తెలంగాణ తన చూపును తిప్పింది. ఆనాటి సమైక్యాంధ్ర సర్కార్‌లు నిధుల కేటాయింపులో తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని, చాట్లో నిప్పులు పోసి చెరిగినట్టు కేసీఆర్ సభ లోపల, వెలుపల చీల్చి చెండాడటంతో, జరుగుతున్న మోసం జనాల చెవికెక్కడం మొదలైంది. పద్దులో పస్తులు తెలంగాణకు, పండుగను సీమాంధ్రకు పంచే పక్షపాత పూరిత బడ్జెట్ ప్రసంగాలను బట్టలిప్పేసి, నగ్నంగా నిలబెట్టగలిగింది గులాబీ పార్టీ. దాంతో నాలుగున్నర దశాబ్దాల తర్వాత బడ్జెట్‌లో వడ్డిస్తున్న దగా మొత్తం దర్పణంలో చూసినట్టుగా రాష్ట్ర ప్రజలందరి ముందు ఆవిష్కృతమైపోయింది. అప్పటిదాకా పడుతూ లేస్తూ, పనైపోయిందని అందరూ భావించిన ప్రత్యేక రాష్ట్ర పోరాటానికి బడ్జెట్‌ను భాస్వరంలా వాడి మండించింది బీఆర్ఎస్ పార్టీ. దానివల్ల ఆదాయ, వ్యయాల అంచనాల్లో సర్కార్ల అంకెల గారడీ అందరినోటా చర్చనీయాంశంగా మారింది. 1956 నుంచి 2014 మధ్య కాలంలో ఉద్దేశపూర్వకంగా అమలుచేసిన ఆర్థిక విధ్వంసక నమూనా, తెలంగాణ నుంచి సర్వస్వం లాగేసుకొని ఈ ప్రాంతాన్ని నిస్సహాయమైన నేలగా మార్చివేసింది. జీవితాలను జైళ్లు, బెయిల్లుగా మార్చి, ఊర్లను వలసలు, స్మశానాలుగా పెంచిన వికృత వృద్ధి నమూనాకు వ్యతిరేకంగా చీమల దండుకు మర్మం నేర్పినట్టు, మేకల మందను యుద్ధానికి సిద్ధం చేసినట్టు తెలంగాణ జనాన్ని తిరగబడేలా తీర్చిదిద్దింది కేసీఆర్ అనుచరదళం. ఉపరితలంలో సల్పుతున్న నొప్పులకు పునాదిలో తిష్టవేసుకొని ఉన్న సుదీర్ఘ మౌలిక రుగ్మతలపై స్పష్టమైన అవగాహనను ఉద్యమ అనుభవంలోంచి అవగాహన చేసుకున్న బాధ్యతాయుత రాజకీయ శక్తి బీఆర్ఎస్. అందువల్లనే ఉద్యమ కాలంలో బడ్జెట్‌లో వివక్షా గోడలను శాసనసభ లోపలే ఎలా బద్దలు కొట్టిందో, అధికార పార్టీగా సైతం విత్త నిర్వహణను సమగ్రాభివృద్ధి విప్లవానికి ఆదెరువుగా రూపొందించింది. దానివల్లనే ప్రగతిలో ఫీనిక్స్ పక్షిలా తెలంగాణ రాష్ట్రం స్వల్పకాలంలోనే ఆరోగ్యకర అభివృద్ధిని సాధించింది. పర్యాటకం, పోలీస్ బాధ్యతలకు మాత్రమే సర్కార్‌లు అనే ప్రపంచ బ్యాంకు విధానాన్ని విసిరి, పదేండ్ల పద్దుల్లో ఆర్థికశాస్త్రం, సామాజిక శాస్త్రంకు పొత్తు కుదుర్చి నవీన వృద్ధి నమూనా జెండా ఎగరేసింది గులాబీ సర్కార్.పేదల కన్నీరు తుడువని ఆర్థిక ప్రగతి అస్థిరమైనది మాత్రమే కాదు, అన్యాయమైనది కూడా అనే కేసీఆర్ ఉదాత్తమైన భావనల వెలుగులో 2014-15 నుంచి 2023-24 దాకా రాష్ట్ర బడ్జెట్‌లు రూపొందించబడ్డాయి. 2,90,396 కోట్లతో నాటి ఆర్థికమంత్రి హరీష్ రావు బీఆర్ఎస్ ప్రభుత్వ చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే నాటికే తెలంగాణ విపణి మార్పులను సంధానం చేసుకొని సౌభాగ్య రాష్ట్రంగా నిలదొక్కుకుంది.పదేండ్ల కిందట, తొలి నాటే కేసీఆర్ సర్కార్ ప్రతి ఇంటి కన్నీటినీ గుర్తించి, కారణాలు శోధించి, పరిష్కారాలకు ప్రతి పద్దులో చోటు కల్పించబట్టే తెలంగాణ అన్ని రంగాల్లో రారాజుగా ఎదిగింది. తలసరి ఆదాయం, పంటల దిగుబడి, వ్యవసాయ అనుబంధ రంగాల రాబడి, ఐటీ, పారిశ్రామిక ఉత్పత్తుల్లో దేశంలోనే తొలి ర్యాంకింగ్ రాష్ట్రంగా తెలంగాణ నిలవడం వెనుక అన్నివర్గాల ఆకాంక్షలు నెరవేర్చే శాస్త్రీయ ఆదాయ, వ్యయాల ప్రగతి ప్రణాళికలను ప్రతి ఏటా కేసీఆర్ ప్రభుత్వం రూపొందించింది.కానీ, ఏడాది కిందట లంకె బిందెలు కల గని కుర్చీనెక్కిన కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ విజయగాథను తలకిందులుగా తిప్పేసింది. ఆడలేక మద్దెల ఓడన్నట్టు సీఎం రేవంత్ రెడ్డి పని చేతకాక సాకులు వల్లె వేస్తున్నాడు. లేకపోతే పంటలెండిపోతే నేను కారణమంటున్నారని వాపోయిన రేవంత్ లాంటి ముఖ్యమంత్రిని గతంలో చూశామా? భవిష్యత్తులో చూడగలమా? రైతులు రాలుతున్నా, విద్యార్థులు ఒరుగుతున్నా, ఆటో డ్రైవర్లు ఊపిరి విడుస్తున్నా.. ఒట్లూ, తిట్లూ, ఓట్ల జపం చేస్తూ కాలక్షేపం చేస్తున్న రేవంత్ రెడ్డిని ఏమన్నా పాపం లేదు. అందుకే జనం చెప్పలేని రీతిలో హస్తం సర్కార్‌పై బూతులతో దుమ్మెత్తి పోస్తున్నారు.ప్రభుత్వ నిర్వహణ చేతగాక, ప్రజా పట్టింపే లేక మంత్రి మండలి మొత్తం చేతివాటం కళా ప్రదర్శన చేయడంలో తలమునకలై ఉన్నారు. ఈ ప్రభుత్వ పనితనం పూర్తిగా అర్థమయ్యే, హస్తం సర్కార్ ఆర్థిక పద్దుపై ప్రజలు ఏ ఆశలూ వ్యక్తం చేయడం లేదు. 2024-25 వార్షిక బడ్జెట్‌లోనే 70 పేజీల్లో కుడి ఎడమల దగా సినిమా చూపించారు. పదేండ్ల ప్రగతి పంటపై పడిన బుల్డోజర్‌లా గతేడాది బడ్జెట్ కూల్చివేతను మిగిల్చింది. ఎక్కడైనా ఎద్దు పొడిచి ఎళ్లిపోయిన వారుంటారు కానీ, తెలంగాణలోనే పద్దు పొడిచి ప్రాణాలు వదిలిన ప్రజలున్నారు. మళ్లీ అదే గారడీతో జనం రాబడిపై దాడే తప్ప, రేవంత్ రెడ్డి సర్కార్ బడ్జెట్‌తో వొరిగేదేముంటుందనేదే అన్ని వర్గాల భావన.

# ధర్మ సూక్ష్మమా, సూక్ష్మ ధర్మమా

కాంగ్రెస్ పాలన అంటేనే ధృతరాష్ట్ర కౌగిలి అని ప్రతీతి. ధృతరాష్ట్రుని కొడుకు దుర్యోధనుడు. దుర్యోధనుని జాతకం చూసింది విదురుడు.విదురుడు కురు సామ్రాజ్యంలో తెలివైన మంత్రి. దుర్యోధనుడి చేతిలో అధికారం పెడితే ఎప్పటికైనా రాజ్యం నాశనమవుతుందని ధృతరాష్ట్రునికి విడమరిచి వివరిస్తాడు. కానీ, ధృతరాష్ట్రునికి ఇవేమి పట్టవు. పుత్ర వాత్సల్యంతో దుర్యోధనుడికే రాజ్య పరిపాలన అప్పగిస్తాడు. అయినా ధర్మ ప్రభువులు ఏ నిర్ణయం తీసుకున్నా.. హీన జనోద్ధరణకే అంటూ విదురుడు ధృతరాష్ట్ర నిర్ణయాన్ని సమర్థిస్తాడు. తర్వాత జరిగిన కురుక్షేత్ర యుద్ధం మనకు తెలిసిందే.యుద్ధం జరుగుతున్నప్పుడు తీర్థయాత్రలతో కాలక్షేపం చేస్తాడు. ధర్మాధర్మ విచక్షణ, వివేచన శక్తి సంపన్నుడైన ధర్మాగ్రేసరుని అంతర్వాణియైన విదుర మహామంత్రికి ఈ కపటమేల అని అడిగితే..! అదే ధర్మసూక్ష్మం అంటారు పండితోత్తములు. కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం మూడు యుగాలు సంపూర్ణమయ్యాయి. కలియుగంలోనూ



ఈ ధర్మసూక్ష్మ అస్తిత్వ మనుగడ దినదిన ప్రవర్ధ మర్మం పండితులకే గానీ, పామర జనుల పుర్రెలకు జొర్రదు.ఉత్తరాది రాజనీతి పండితురాలు, న్యాయశాస్త్రంలో పట్టాభిషక్తురాలు, తెలంగాణలో ఢిల్లీ కాంగ్రెస్ దూత మీనాక్షి నటరాజన్ కూడా ధర్మసూక్ష్మ జపకార్యమే ముందేసుకున్నరు. మహాభారతం కథల సారం తీసి కాచి వడబోసి 'అప్నే అప్నే కురుక్షేత్ర' నవల రాసి, విదురుని పాత్రలోనే ఒదిగిపోయిన రచయిత్రి. భూదానోద్యమానికి 75 ఏండ్లు పూర్తయినప్పుడు తెలంగాణలో ఆమె పర్యటించారు. ఇక్కడి రాజకీయ పరిస్థితులు, జనజాతుల జీవన విధానాన్ని పరిశీలించి అర్థం చేసుకున్నారు.2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకురాలిగా బాధ్యతలు తీసుకున్నారు. ఎన్నికల్లో గెలవటం కోసం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు తొక్కుతున్న అడ్డదారులు.. అప్పటి పీసీసీ అధ్యక్షుడి హొదాలో రేవంత్‌రెడ్డి గుప్పిస్తున్న బూటకపు హామీలు, ప్రకటిస్తున్న కపట గ్యారెంటీలు.. మోసపుటెత్తులు చూసి ఆమె కంగుతిన్నట్టు గాంధీభవన్‌లోనే చర్చ జరిగింది. 'ఆరు గ్యారెంటీలు ఆచరణ సాధ్యం కాదు. ఇంత ఆర్థికభారాన్ని మోయగలిగే శక్తి తెలంగాణ రాష్ట్ర ఖజానాకు లేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజల్లో పార్టీ పట్ల వ్యతిరేక భావజాలం నెలకొంటుంది. పీసీసీ అధ్యక్షునికి పార్టీ కంటే పదవి మీదనే వ్యామోహం ఉన్నది. ఆయనకు రాజ్యాధికారం కట్టబెడితే కాంగ్రెస్ పతనం, వ్యవస్థల నాశనం తప్పదు' అని రాహుల్‌గాంధీకి వివరించినట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. కానీ, రాహుల్‌గాంధీ తెలంగాణలో అధికారంలోకి రావడమే మొదటి ప్రాధాన్యం అని తెగేసి చెప్పటంతో నటరాజన్ విదుర పాత్రలోకి ఒదిగిపోయారు. అప్పటినుంచి అబ్జర్వర్ డ్యూటీల్లో అంటీముట్టనట్టున్న మీనాక్షి, కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నప్పుడు విదురుడు పుణ్యక్షేత్ర దర్శనానికి వెళ్లినట్టు, తెలంగాణ గడ్డ మీద శాసనసభ సంగ్రామం జరుగుతున్న వేళ తెలంగాణను వదిలేసి ఉత్తరాదికి వెళ్లిపోయారు.రాష్ట్రం సంపూర్ణంగా ధృతరాష్ట్ర కౌగిట్లోకి కూరుకపోయాక ఢిల్లీ దూతగా మళ్లీ వచ్చారు. ఆమె ప్రయాణం ఆకాశయానం అనుకొని కాంగ్రెస్ నేతలు పూలగుచ్ఛాలు పట్టుకొని నింగి వంక చూస్తుంటే.. రైలుబండి మీద జంక్షన్‌లో దిగి కాంగ్రెస్ కార్యకర్తల దృష్టిని తన వైపునకు తిప్పుకున్నారు. గాంధీభవన్‌లో రాట్నం పెట్టి నూలు వడికే దృశ్య రూపంతో మీడియా వీడియో లెన్స్‌లు గిర్రున ఆమె దిక్కే తిరిగాయి. రాహుల్‌గాంధీ హార్డ్‌కోర్ టీం మెంబర్.. నిజాయితీ పరురాలు.. పైరవీలు చేయరు.. లాబీయింగ్‌లు లేవు.. అతి సాధారణ జీవనం.. ఇలా ఎవరికి తోచిన ట్యాగ్‌లైన్ వారు తగిలించి మెయిన్ స్ట్రీమ్ మీడియా, సోషల్ మీడియా కథనాలు కథలు కథలుగా ప్రచారం చేశాయి.. చేస్తున్నాయి. నిజానికి ఆమె ప్రవర్తన కూడా అలాగే ఉన్నది. గతంలో ఇక్కడ పనిచేసిన ఢిల్లీ దూత ప్రదర్శించిన రాజదర్పం ఈమెలో లేదనే చెప్పవచ్చు.. కానీ కపటం మాటేమిటి? తెలంగాణలో ఫిరాయింపు రాజకీయాలకు ఆమె వత్తాసు ఏమిటి? కాంగ్రెస్ పార్టీ కోసం చెమట తీసిన ఆడబిడ్డలను వదిలేసి విజయశాంతికి ఎమ్మెల్సీ గ్లామర్ తొడుగులేమిటి? ఇవి ఆమె కండ్ల ముందు జరిగాయా? కళ్లు మూసుకుంటే జరిగాయా? అనేది మీమాంస.ఎమ్మెల్యే కోటాలో శాసనమండలికి ఐదు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో 65 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నది. దాని మిత్రపక్షం సీపీఐ పార్టీకి ఒక్క సీటున్నది. ఈ బలంతో కాంగ్రెస్ పార్టీ 3 స్థానాలు మాత్రమే గెలుచుకునే అవకాశం ఉన్నది. నాలుగో అభ్యర్థి గెలుపునకు అవసరమైనంత బలం కాంగ్రెస్ పార్టీకి లేనే లేదు. ఎంఐఎంను పార్టీని మిత్రపక్షంగా కలుపుకొని పోయినా, నాలుగో స్థానం గెలిచే అవకాశమే లేదు. అయినా నాలుగో అభ్యర్థిని నిలబెట్టారు అంటే ఫిరాయింపుదార్లను ఓటు వేయమని ఉసిగొల్పటమే కదా? ఇంకా రాజకీయ నిజాయతీ ఎక్కడిది? బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి, గోడదూకి కాంగ్రెస్‌లోకి వచ్చిచేరిన 10 మంది ఎమ్మెల్యేల తీరు సుప్రీంకోర్టు తీవ్రంగానే ఆక్షేపించింది. ఫిరాయింపుదారుల మీద వైఖరి ఏమిటో చెప్పండంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే మూడు దఫాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగింది.అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజినబుల్ సమయం అంటే ఎంతో చెప్పాలని కీలక వాఖ్యలు చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి, ఎన్నికల సంఘానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రీ ద్వారా నోటీసులు జారీచేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది.ఒక పక్క అనుగుచెడిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని మీనాక్షి మెకానిజం చేస్తుంటే.. మరోపక్క నుంచి రాములమ్మ తోసుకొని వచ్చింది. బీజేపీకి చెందిన రాములమ్మ ఎన్నికల ముందు పార్టీ మారాను అనే ప్రకటన మినహాయిస్తే.. కాంగ్రెస్ పార్టీకి ఆమె చేసిందేముంది?. 15 నెలలుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగానే ఉంటున్నారు. కానీ, వరంగల్ జిల్లాలో ఎర్రబెల్లి స్వర్ణ, ఖమ్మం జిల్లాలో విజయాబాయి, అదిలాబాద్ జిల్లా మంచికంటి ఆశమ్మ, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలప్రగడ అనూరాధ లాంటివాళ్లు పార్టీ కోసం టికెట్లు త్యాగం చేశారు. అనూరాధ అయితే ఆస్తులు అమ్ముకొని, కేసులకు తట్టుకొని పార్టీ అభ్యర్థిని గెలిపించారు. సునీతా ముదిరాజ్, సరితా యాదవ్, ఆకుల లలిత లాంటివాళ్లు ఉన్నారు. 'ఆడబిడ్డగా వారికి న్యాయం చేయని మీరు తెలంగాణ కాంగ్రెస్‌ను ఇంకేం సంస్కరిస్తారు?' అని మీనాక్షిని తెలంగాణ ప్రజలు అడుగుతున్నారు.ఇక్కడో సందర్భాన్ని గుర్తుచేసుకోవాలి. భారతీయ జనతా పార్టీ రాజకీయ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నదని రాహుల్‌గాంధీ బాధపడ్డారు. 2022లో గోవా రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోనే ఉండాలని ప్రమా ణం చేయించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీజేపీలోకి వెళ్తే, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక రాజ్యసభ సభ్యుడు బీజేపీలోకి వెళ్లినప్పుడు వారి ని డిస్క్వాలిఫై చేయాలని పోరాటం చేశారు. మణిపూర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే ఇదే కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం చేసింది. అప్పుడే పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్ మూ డు నెలల్లోనే నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం కీలకమైన తీర్పునిచ్చింది.అంతెందుకు రాహుల్‌గాంధీ పార్లమెంటులో ఫిరాయింపుదార్లను నిరోధించి రాజ్యాంగస్ఫూర్తిని కాపాడుతామని రాజ్యాంగం పట్టుకొని ప్రకటించారు. రాహుల్‌గాంధీ ఆలోచనలకు భిన్నంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నది. ఫిరాయింపుదార్లకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతునిచ్చి సుప్రీంకోర్టు బోనుదాక వెళ్లకుండా కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాహుల్‌గాంధీ రాజకీయ ఆంతరంగిక సభ్యురాలిగా ఆయన స్ఫూర్తిని ఆమె తెలంగాణలో కొనసాగిస్తారా? లేదా ఎప్పటిలాగే రాట్నం తిప్పి నూలు వడికే తన్మయంలో మునిగిపోయి, తనకు ధర్మసూక్ష్మమే శరణ్యం అంటారో?.. లేదా న్యాయశాస్త్ర సూక్ష్మధర్మ విజ్ఞతతో 10 మంది ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు కంటే ముందే అనర్హత వేటు వేయిస్తారో? ఆలోచించుకోవాలి.రాహుల్‌గాంధీ పార్లమెంటులో ఫిరాయింపుదార్లను నిరోధించి రాజ్యాంగస్ఫూర్తిని కాపాడుతామని రాజ్యాంగం పట్టుకొని ప్రకటించారు. రాహుల్‌గాంధీ ఆలోచనలకు భిన్నంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నది. ఫిరాయింపుదార్లకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతునిచ్చి సుప్రీంకోర్టు బోనుదాక వెళ్లకుండా కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాహుల్‌గాంధీ రాజకీయ ఆంతరంగిక సభ్యురాలిగా ఆయన స్ఫూర్తిని ఆమె తెలంగాణలో కొనసాగిస్తారా?

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY



# దేవుళ్లు, రాక్షసుల మధ్య యుద్ధం జరిగితే.. కుంభమేళ ఎందుకొచ్చిందంటే..?



అమృతం కోసం పాల సముద్రాన్ని చిలికినప్పుడు దేవతలు, రాక్షసుల మధ్య యుద్ధం జరిగింది. అందులో 12 చుక్కల అమృతం ఒలికి 4 చుక్కలు భూమిపై,8 చుక్కలు స్వర్గంలో పడ్డాయి. ఆ 4 చుక్కలు నదుల్లో పడ్డాయి. 12ఏళ్ల ఓ సారి అక్కడ కుంభమేళ నిర్వహిస్తారని హిందూ పురాణాలు చెబుతున్నాయి. దేవతలు, రాక్షసుల మధ్య భీకర యుద్ధం వచ్చింది. అమృతం కోసం క్షీరసాగరాన్ని చిలుకుతుండగా.. మత్తెక్కించే సురాభాండం, అప్సరసలు, అమూల్యమైన మాణిక్యాలు, కోరికలు తీర్చే కల్పవృక్షము, కామధేనువు, ఐరావతం, విషం, పారిజాత వృక్షం పాలసముద్రం నుంచి బయటకొచ్చాయి. వాటిని ఇరువురూ పంచుకున్నారు. చివరికి అమృతం విషయంలో దేవతలు, రాక్షసుల మధ్య వివాదం తలెత్తింది. మాకంటే.. మాకని దేవతలు, రాక్షసులు యుద్ధానికి దిగారు. ఆ రణరంగమంతా దద్దరిల్లింది. అప్పుడు అమృతం ఉన్న కలశం జారిపోయి 12 చుక్కలు కిందపడ్డాయి. వాటిలో 8 చుక్కలు స్వర్గంలో, నాలుగు చుక్కల అమృతం భూమీద పడింది. అవే ఇప్పటి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని, మహారాష్ట్రలోని నాసిక్.

**పురాణాల్లో కుంభమేళ**

పురాణాల ప్రకారం.. ఈ ప్రదేశాలు పుణ్యక్షేత్రాలుగా చెప్పుకుంటారు. భాగవతం, మహాభారతం, గాథ రామాయణం, ఇతిహాసాలు, ఆధ్యాత్మిక గ్రంథాల్లో ఈ క్షీరసముద్రం గురించి ప్రస్తావించారు. ప్రయాగ్‌రాజ్ సంగమం, ఉజ్జయిని శిప్రా, హరిద్వార్‌లోని గంగ, నాసిక్‌లోని గోదావరిలో అమృతపు చుక్కలు పడ్డాయని పురాణాల్లో పేర్కొన్నారు. అందుకే ఈ నదుల ఒడ్డున 12 సంవత్సరాలకు ఓసారి కుంభమేళా నిర్వహిస్తారు. కుంభమేళలో పవిత్రస్నానాన్ని ఆచరించడానికి ప్రపంచ నలుమూలల నుంచి కోట్లాది భక్తులు వస్తారు. 2025 జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు.. 45 రోజులపాటు ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా ఉత్సవాలకు జరగనున్నాయి. ఈ ఉత్సవాల నిర్వహణకు యూపీ ప్రభుత్వం రూ. 7,500 కోట్లను మంజూరు చేసింది. దాదాపు 40 కోట్లమందికి పైగా భక్తులు.. సాధువులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ కుంభవేళ రహస్యాలేంటి? అర్ధ కుంభ, పూర్ణ కుంభ, మహాకుంభమేళాల మధ్య తేడాలేంటి? హిందూ పురాణాలు కుంభవేళ గురించి ఏం చెబుతున్నాయని తెలుసుకోవడానికి ఈ వీడియో స్కిప్ చేయకుండా చూడండి.

**అర్థ, పూర్ణ, మహాకుంభమేళ మధ్య తేడా**

హిందూ క్యాలెండర్ ప్రకారం.. ప్రయాగ్‌రాజ్ సంగమంలో మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభమై, ఫిబ్రవరి 26 న మహాశివరాత్రితో ముగుస్తుంది. ప్రతి ఆరేళ్లకోసారి జరిగే కుంభమేళాను అర్ధ కుంభమేళా అంటారు. ఇది ప్రయాగ్‌రాజ్, హరిద్వార్‌లో మాత్రమే జరుగుతుంది. 12 సంవత్సరాలకు ఓసారి నిర్వహించే కుంభమేళాను పూర్ణకుంభమేళ అంటారు. ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున దీన్ని నిర్వహిస్తారు. చివరిసారిగా 2013 లో ఇక్కడ పూర్ణ కుంభమేళా జరిగింది. 12 పూర్ణ కుంభమేళాలు నిర్వహిస్తే.. 144 సంవత్సరాలు పూర్తి అవుతుంది. ఇలా 144ఏళ్లకు వచ్చే కుంభమేళను మహాకుంభమేళ అంటారు. 2025 ప్రయాగ్‌రాజ్‌లో జరగబోయే కుంభమేళ 144 ఏళ్ల తర్వాత వచ్చినది. అందుకే దీనికి చాలా ప్రాముఖ్యత ఉంది. భూమి మీద 144 సంవత్సరాలు.. దేవతలకు 12 సంవత్సరాలతో సమామని పురాణాలలో చెప్పుకుంటారు.

**గ్రహాల కదలికలను బట్టి..**

జ్యోతిష్యశాస్త్రంలో గ్రహాల కదలికలను బట్టి కుంభమేళను నిర్వహిస్తారు. సూర్యుడు మకరరాశిలో బృహస్పతి వృషభరాశిలో ఉన్నప్పుడు ప్రయాగ్‌రాజ్‌లోని సంగమ క్షేత్రంలో కుంభమేళా జరుగుతుంది. బృహస్పతి కుంభరాశిలో.. సూర్యుడు మేషరాశిలోకి సంచరిస్తున్నప్పుడు హరిద్వార్‌లోని గంగా నదిలో కుంభమేళ నిర్వహిస్తారు. గురుడు సింహరాశిలోకి ప్రవేశించినప్పుడు నాసిక్‌లోని గోదావరిలో కుంభమేళా నిర్వహిస్తారు. బృహస్పతి సింహరాశిలో.. సూర్యుడు మేషరాశిలో ఉన్నప్పుడు ఉజ్జయినిలోని శిప్రా నదిలో కుంభమేళా నిర్వహిస్తారు.

**చరిత్ర ఏం చెబుతుందంటే..?**

అమృతం కోసం జరిగిన యుద్ధంలో చంద్రుడు అమృతాన్ని ప్రవహించకుండా కాపాడాడని. గురువు కలశం దాచాడని. సూర్య దేవుడు కలశాన్ని పగిలిపోకుండా కాపాడాడని.. శనిదేవుడు ఇంద్రుని కోపం నుంచి రక్షించాడని పురాణాల్లో ఉంది. అందుకే ఈ గ్రహాలు కలిసిన సమయంలో మహాకుంభం నిర్వహించబడుతుంది. ఎందుకంటే ఈ గ్రహాల కలయిక వేళ అమృత పాత్ర రక్షించబడింది. ఆ తర్వాత దేవతలందరూ విష్ణుమూర్తి సాయంతో అమృతాన్ని సేవించారు. మహాకుంభమేళా వేళ చేసే స్నానాన్ని రాజస్నానంగా పరిగణిస్తారు. కుంభమేళ సమయంలో నదిలో నీరు అమృతమని హిందువులు విశ్వసిస్తారు. అందులో స్నానమాచరిస్తే సకల దేవతల అనుగ్రహం లభిస్తుందని కూడా నమ్ముతారు. కుంభమేళా స్నానానికి దాదాపు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. దీన్ని ఆదిశంకరాచార్యులు ప్రారంభించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. కొందరు పండితులు దీన్ని గుప్తుల కాలం నుంచి ప్రారంభించినట్లు చెబుతారు. కొందరు చరిత్రకారులు హర్షవర్ధనుడి కాలంలో కుంభమేళా ఆధారాలు ఉన్నాయని వాదిస్తున్నారు.

**ప్రయాగ్‌రాజ్ కుంభమేళ విశేషాలు**

ఈ కుంభమేళాలో 5.5 కోట్ల రుద్రాక్షలతో 12 జ్యోతిర్లింగాలను సిద్ధం చేస్తున్నారు. 11వేల త్రిశూలాలను కూడా ఉపయోగించనున్నారు. మొదటి స్నానానికి ముందు మొత్తం 12 జ్యోతిర్లింగాలను సిద్ధం చేశారు.మొదటి స్నానానికి ముందు మహాకుంభానికి వచ్చే భక్తులకు ఇది ప్రధాన ఆకర్షంగా నిలవనుంది. అమేథీలోని మహాకుంభ సెక్టార్ 6లోని సంత్ పరమహంస ఆశ్రమంలో ఈ ప్రత్యేకమైన జ్యోతిర్లింగాన్ని నిర్మిస్తున్నారు. ఈ శిబిరం నాగవాసుకి ఆలయం ముందు ఉంది. దీనికోసం నేపాల్, మలేషియా నుంచి రుద్రాక్షలను దిగుమతి చేశారు. ప్రతి జ్యోతిర్లింగం 9 అడుగుల వెడల్పు, 11 అడుగుల ఎత్తు ఉంటుంది. ఇందులో ఉపయోగించిన 11వేల త్రిశూలాలకు తెలుపు, నలుపు, పసుపు, ఎరుపు రంగులు వేస్తారు. జనవరి 12 నాటికి 12 జ్యోతిర్లింగాల నిర్మాణ పనులు పూర్తవుతాయని, జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు భక్తులను దర్శనానికి, పూజలకు అనుమతిస్తారు.

**రాజస్నానాల వివరాలు..**

ఈ మహా కుంభానికి దేశం నలుమూలల నుంచి సాధువులు వస్తారు. వీరిలో అఖారాకు ఎంతో ప్రత్యేకత ఉంటుంది. అఖారా అంటే సాధువులు, ఋషుల సమూహం. మహాకుంభంలో వివిధ అఖారాలకు చెందిన సాధువులు పవిత్ర నదిలో స్నానం చేస్తారు. శంకరాచార్యులు సనాతన ధర్మం, హిందూ మతాన్ని రక్షించడానికి వీళ్ళను సృష్టించారట.వీరి సమూహాన్నే అఖారాలని అంటారు. దేశవ్యాప్తంగా 13 అఖారాల సమూహాలు ఉన్నాయి. 2025 జనవరి 13న పుష్య పౌర్ణమి నాడు మహాకుంభమేళా ప్రారంభమై తొలి రాజస్నానం జరుగుతుంది. రెండో రాజస్నానం మకర సంక్రాంతి రోజు అంటే 2025 జనవరి 14న నిర్వహిస్తారు. మూడవ షాహీ స్నాన్– మౌని అమావాస్య రోజు 2025 జనవరి 29 న, నాల్గవ రాజస్నానం ఫిబ్రవరి 3 వసంత పంచమి నాడు,ఐదవ రాజ స్నానం ఫిబ్రవరి 12న మాఘ పూర్ణిమ నాడు, ఆరవ షాహీ స్నానం ఫిబ్రవరి 26న మహాశివరాత్రి రోజే మహాకుంభమేళా చివరి రోజు.ఇలా 12 సంవత్సరాలకు ఓసారి ఘనంగా కుంభమేళ నిర్వహిస్తారు.హిందువులు పవిత్ర స్నానం ఆచరించడానికి ఎంతో ఆసక్తి చూపిస్తారు.

# రెక్కలు విరిగిన కాలం



విలువలు ఏమయ్యాయి? దిక్కులు పిక్కటిల్లేలా అరిచినా లాభం లేదు. కాలంలో బోలెడు మార్పులు. ఒకప్పుడు ఏది నిజం అనుకుంటామో అది అబద్ధం ఇపుడు. ఎవరూ కాదనలేరు. మనిషి ఒక్కడే. నాగరికత పెరిగింది.

**విలువలు ఏమయ్యాయి**

దిక్కులు పిక్కటిల్లేలా అరిచినా లాభం లేదు. కాలంలో బోలెడు మార్పులు. ఒకప్పుడు ఏది నిజం అనుకుంటామో అది అబద్ధం ఇపుడు. ఎవరూ కాదనలేరు. మనిషి ఒక్కడే. నాగరికత పెరిగింది. నీతి ఒక అర్హత. నిజాయితీ ఒక విలువ. మాటంటే జరగాల్సిందే. వేరే కాగితాలు అనవసరం. నోటి మాట శిలాశాసనం. వెనక్కి తీసుకోలేం. ఇప్పుడైతే నాలుక ఎన్ని మడతలైనా తిరగొచ్చు. నిన్న చెప్పింది నేడు కాదు. సమర్ధింపులకు లోటుండదు. అన్నీ వ్యూహాలే. కలసి రావాలి అంతే. ఎవరేమనుకున్నా పర్వాలేదు. అన్యాయమైనా సరే. లబ్ధి ముఖ్యం. వెయ్యేళ్లో... ఇంకా అంతకు మునుపో... కాల యంత్రాన్ని వెనక్కి తిప్పితే.వీరాస్వామి దూకుడుగా అడుగులేస్తున్నాడు. వెలుతురు నెమ్మదిగా జారిపోతోంది. చీకటి కమ్ముకుంటోంది. కళ్లు ఎర్రగా ఉన్నాయి. చేతిలో వంకరగా ఉన్న కందికర్ర. కొమ్మల కనుపులు చెక్కిన కర్ర. గాలిలో విన్యాసం చేస్తున్నట్టు ఊపుతున్నాడు. లేచిన వేళ మంచిదే. ఉదయాన రాహు కాలం చూసుకునే బయటకు వచ్చాడు. శివయ్య తప్పక కనిపిస్తాడు. ఈసారి నంగి నంగి మాటలకు లొంగ కూడదు.

శివయ్య ధర్మబద్ధంగా నడుచుకునే వ్యక్తే. సందేహం లేదు. మరెందుకు తాత్సారం చేస్తున్నాడు? వీరాస్వామి రెండు రోజులుగా ఎదురుచూస్తున్నాడు. శివయ్య కోసం. అతన్ని నిలదీయడం కోసం. తప్పించుకుని తిరుగుతున్నాడా? అట్లాంటి వాడు కాదే.శివాలయం. కాగడాల వెలుగు. నలుగురూ కూడి పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు. వీరాస్వామి ఆగాడు. ప్రతి ఒక్కరి తల మీదా తలపాగాలు. కొంతమందికి గిరజాల జుట్టులున్నాయి. చెవులకు కమ్మలున్నాయి. మీసాలున్నాయి. శివయ్య ఆ గుంపులో ఉన్నాడా.వీరాస్వామి ఊహ నిజమే. శివయ్య ఉన్నాడు. భయంగా లేచి నిలబడ్డాడు.అయ్యా...తండ్రీ...ఇక్కడే ఉన్నావా? శివయ్యాకనులు కాయలు కాచాయి, నాయనా...తమరు ఒకసారిలా వేంచేయండి ప్రభూ...ఐఐ వీరాస్వామి తెచ్చుపెట్టుకున్న గౌరవభావంతో వ్యంగ్యంగా అన్నాడు.శివయ్య లేచాడు. చేతులు కట్టుకుని వీరాస్వామి ముందు నేరం చేసినవాడిలా నిలబడ్డాడు. తల వంచుకున్నాడు. నేల చూపులు...కళ్లల్లో నీళ్లు...జరగబోయేది అవమానమే...అది ఖాయమే.ఏమండీ...ఇక్కడున్నవారు వింటు న్నారా? ఈ పెద్ద మనిషి నాకు కొంత రొక్కం బాకీ...గడువు దాటింది. ముఖం చాటేస్తున్నాడు. ఏం చేయాలి? ఐఐ అని చెప్పి చేతిలో కందికర్రను శివయ్య చుట్టూ వలయం తిప్పాడు. గీత ఏర్పడింది.నా బాకీ ఎప్పుడిచ్చి చస్తావ్... చెల్లుబాటు చేసే ఈ గీత దాటాలి. దేవుని ఆజ్ఞతో చేస్తున్నాను ఈ పని. కట్టుబాటు తెలుసు కదా ఐఐ అని వీరాస్వామి నడుం మీద చేయి వేసి నిలబడి తీవ్ర స్వరంతో అన్నాడు. అక్కడున్న అందరూ నిశ్చేష్టులై చూస్తున్నారు.శివయ్య బిక్కచచ్చిపోయాడు. ఏదైతే జరగకూడదని అనుకుంటారో అదే జరగబోతోంది.బాబ్బాబు... గడువు ఇవ్వండి. మాసం చాలు. నా మాట నమ్మండి. గీత చెరిపేయండి. నన్ను బయటకు వెళ్లేలా అనుమతి ఇవ్వండి...బాబ్బాబూ...డబ్బులు ఎగ్గొట్టేవాడిని కాను. నా మీద విశ్వాసం ఉంచండి ఐఐ కళ్ల నీళ్ల పర్యంతమై బతిమాలుకున్నాడు. కాళ్లకు నమస్కరించాడు. నువ్వు మళ్లీ చిక్కవు. బాకీ మొత్తం చెల్లించి బయటపడు...ఐఐ కఠినంగా అన్నాడు వీరాస్వామి.మీరైనా చెప్పండి, అన్నలారా... ఒక్క మాసం...తల తాకట్టు పెట్టి తీరుస్తాను.అక్కడున్న వాళ్లలో వొక ముసలాయన వీరాస్వామి దగ్గరకొచ్చాడు. వీరాస్వామీ... శివయ్య తెలియని వాడు కాదు... అతను కోరినట్టు గడువు ఇవ్వకూడదా? ముఖం చూడు ...సిగ్గుతో ఎలా కుచించుకుపోయాడో...తప్పక ఇచ్చేస్తాడు...ఒక అవకాశం ఇయ్యి...కాస్త..ఐఐ పెద్దాయన మాటలు పూర్తవ్వలేదు.మీరు పూచీ పడతారా? ఒక్కటే మాట...ఐఐ పెద్దాయన బదులివ్వలేదు. అంత శక్తి లేకపోవడంతో తటపటాయించాడు.సరిగ్గా అదే సమయానికి శివయ్య బావమరది లింగయ్య అటు వచ్చాడు. పరిస్థితి గమనించాడు. సన్నటి వెలుతురులో దైన్యంగా గీతలో నిలబడ్డ శివయ్యను చూశాడు.లింగయ్యకు బావ శివయ్యతో తగాదాలున్నాయి. క్రితం రోజే తీవ్రంగా మాటామాటా అనుకున్నారు. ఒకళ్ళ మీద మరొకరు అరచుకున్నారు. మధ్యలో శివయ్య భార్య అడ్డుకున్నప్పటికీ వాగ్వాదం ఆగలేదు. మాటలు విసురుకుంటే ఏముంది వెనక్కి తీసుకోగలమా?లింగయ్య ఆదుకుంటాడనే ఆశ లేదు శివయ్యకు. నిర్లిప్తంగా ఆకాశం లోని నక్షత్రాలను చూస్తూ ఉండిపోయాడు. చెదురుగా పొరలు పొరలుగా ఉన్న మేఘాలు దట్టంగా అలుముకుంటున్నాయి.లింగయ్య తిన్నగా వీరాస్వామి దగ్గరకెళ్ళాడు. పలకరించాడు. దణ్ణం పెట్టాడు.మీ డబ్బుకు నాదీ హామీ. మా బావ ఇవ్వకపోతే నేనిస్తాను. పూచీ నాది. వారం రోజుల్లో మీకు సరిపెడతాను. ఆ గీత చెరిపి మా బావను విడుదల చేయండి ఐఐ అన్నాడు లింగయ్య ప్రాధేయపూర్వకంగా.ఇదిగో... శివయ్యను ఇక నేను అడగను. నీవే బాకీ అనే పక్షంలో...నాదేం పోయింది. ఒప్పుకుంటాను ... ఇంతమంది చూస్తున్నారు. నీవు మాట తప్పకూడదు. లేకపోతే నీకూ ఇదే గతి పడుతుంది...జాగ్రత్త.సరే... నేనే బాకీ ఐఐ అన్నాడు లింగయ్య స్థిరంగా. శివయ్య ఊహించలేదు. కుటుంబం పరువు ముఖ్యం. మనుషుల మధ్య ఉన్న వైషమ్యాలు కావు."నేను పెట్టిన ఆన వెనక్కి తీసుకుంటున్నాను. నాకు శివయ్య బాకీ లేదు. బదలాయింపు జరిగింది. అతనికి బదులు లింగయ్య జవాబుదారీ. వారం రోజుల్లో చెల్లింపులు చేస్తానన్నాడు గనుక ఓ భగవంతుడా... ఈ హద్దు చెరిపేస్తున్నాను. శివయ్య ఇక బయటకు రావొచ్చు" అని చెప్పి గీసిన గీత ఆనవాలు లేకుండా చెరిపేసాడు. చేతులు జోడించి తల మీద పెట్టుకుని భక్తి శ్రద్ధలతో నమస్కరిస్తున్నట్లు ఏదో గొణుక్కున్నాడు.శివయ్య అలాగే నిలబడిపోయాడు. ఊపిరి పీల్చుకున్నాడు. ఆప్యాయంగా లింగయ్య కేసి చూశాడు. అప్పటికే అతను అక్కడ్నుంచి కదిలాడు.మనిషి నీతి నియమాలు పోషించడానికి ఏ కాలానికి ఆ కాలం కొన్ని ఏర్పాట్లు చేసుకుంటుంది. మనిషి చుట్టూ గీత గీస్తే డబ్బు చెల్లించేంత వరకు నిశ్చలంగా ఉండాల్సిందే. రాత్రి...పగలు..ఎండా వానా పట్టించుకోకుండా ఆ గీత లోనే ఉండాలి. ఒకవేళ మొండిగా ఆ గీత దాటితే వాడికి ఆ ఊళ్ళో గౌరవం ఉండదు. ఛీదరించుకుంటారు. ఛీత్కారాలు చేస్తారు. నేరగాడిగా పరిగణిస్తారు. ఎవరూ మాట్లాడరు. ఒకలాంటి వెలి.మరో అయిదొందల ఏళ్ల తర్వాత.దక్షిణ భారతదేశం. తమిళ భాషా ప్రాంతం. చిన్న గ్రామం. అంతా చేసి వందమంది జనాభా. ఎక్కువమంది వృత్తి వ్యవసాయం. మిగిలినవారు చిన్నా చితకా వ్యాపారం చేస్తారు.శంకరన్ దిగులుగా ఉన్నాడు. నైరాశ్యంతో కొట్టుమిట్టాడుతున్నాడు. తనను రక్షించేవారెవరు? కుటుంబం రోడ్డున పడకుండా కాపాడేదెవరు?పంట దెబ్బతింది. చేసే చిన్న వ్యాపారం కూలబడింది. ఏం చేయాలో పాలుపోవడం లేదు. మరల నిలదొక్కుకోవడం ఎలా? ప్రస్తుత పరిస్థితి నుండి బయటపడేదెలా?గ్రామ పెద్ద సుందర మురుగన్. మంచివాడు. అందరి కష్టసుఖాలు తెలుసుకుంటాడు. అందరి క్షేమం కోరుకుంటాడు. అవసరమైన వారికి సాయపడతాడు. భారం భగవంతుని మీద వేయడు. గ్రామంలోని వారందరూ కుటుంబసభ్యులుగా భావిస్తాడు.ఆ రోజు గట్టిగా వర్షం పడుతోంది. రెండురోజులుగా అదే పనిగా కురుస్తోంది. వర్షం...వర్షం.. .మున్నెన్నడూ చూడనంత వర్షం... కుండపోత.సాయంకాలానికి తగ్గింది. జల్లులు పడుతున్నాయి. తాటాకులతో నేసిన గూన వంటి గొడుగులు తలపై పెట్టుకుని వీధంటా నడుచుకుంటూ పోతున్నారు.

వాతావరణం తడిగా చిరాకుగా ఉంది.సుందర మురుగన్ రోడ్డు మీదకు వచ్చాడు. దూరంగా శంకరన్ నడిచి వస్తున్నాడు. కొద్దిగా కుంటుతున్నట్టు నడుస్తున్నాడు. దగ్గరకు రాగానే ఆ వచ్చేది శంకరన్ అని గుర్తు పట్టాడు. పక్క సందు లోకి వెళ్ళబోతున్నాడు.శంకరన్...శంకరన్ గట్టిగా పిలిచాడు. పిలుపు వినిపించింది. "దండాలయ్యా.." గొడుగు పక్కకు తొలగించి ముఖం కనపడేలా వంగి నిలబడి నమస్కరించాడు. శంకరన్ గురించి కొద్ది రోజులుగా వింటున్నాడు. కలిసి రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నాడు. అతని శ్రమ వృథా అవుతోంది. మనిషి డీలా పడిపోయాడు. కళ్లు లోతుకు పోయాయి. మాట బలహీనం అయ్యింది. బతుకు భారమౌతుందన్న సంగతి తెలుస్తోంది. "శంకరన్ ... ఒకళ్ల జోలికెళ్లవు. నీ పని నీదే. నీ కష్టం నిన్ను ఒడ్డున పడేయడం లేదు. ఈ వర్షం కాస్త తగ్గాక ఒకసారి కనపడు.." సుందర మురుగన్ అప్పటికే ఒక నిశ్చయానికి వచ్చేడు. భరోసా ఇస్తున్నట్టు దగ్గరకు వచ్చి భుజం తట్టాడు. శంకరన్ అడిగిందేమీ లేదు. ఊళ్లో ఒక స్థాయిలో గౌరవంగా బతుకుతున్నాడు. ఇపుడు ఆర్థికంగా చతికిలపడ్డాడు. అందుకు ఎవరినీ నిందించలేదు. సుందర మురుగన్ సర్వం గ్రహించాడు.సుందర మురుగన్ తన ఆలోచనను అమలులో పెట్టాడు. ఊళ్లో వాళ్లకు చెప్పాడు. అందరూ సంతోషంగా ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు. ఎవరూ వ్యతిరేకించలేదు. తర్జనభర్జనలు లేవు. ఇది గొప్ప విషయం.ఆదివారం భోజన కార్యక్రమం. శంకరన్ ఇంట ఏర్పాటు చేశాడు. అందుకు కావాల్సిన సరకులు శనివారం ఉదయం నుండే రావడం మొదలెట్టాయి. బియ్యం, కూరగాయలు, పాలు.శంకరన్ ఆదివారం బ్రహ్మాండమైన భోజనం తయారు చేయించాడు. ఉల్లాసంగా కథలు, కబుర్లు చెప్పుకున్నారు. పాటలు పాడారు. ఒకే కుటుంబం అన్నట్టు మెలిగారు.నేల మీద కూచోడానికి బట్టలు పరచారు. అరటి ఆకుల్లో వడ్డనలు. కొసరి కొసరి తినిపించారు. అందరూ తృప్తిగా విందు ఆరగించారు. శంకరన్ సంతోషించాడు.ఆ ఊరికి ఒక ఆచారం ఉంది. కారణాంతరాల వల్ల చితికిపోయిన గృహస్థును ఆదుకునే సత్సంప్రదాయం అది. ముందు వ్యక్తిని గుర్తిస్తారు. భోజనానికి వస్తామని కబురు పంపుతారు. కావాల్సిన సరకులు ఆ ఇంటికి పంపుతారు. భోజనం చేస్తారు. భోజనం ముగించిన తర్వాత యథాశక్తి విస్తరి కింద కొంత సొమ్ము ఉంచుతారు. ఆరోజు అదే జరిగింది శంకరన్ విషయంలో విస్తర్ల కింద కాసులు లెక్కించాడు శంకరన్. ఉబ్బితబ్బిబ్బయ్యాడు. ఊహించనంత మొత్తం. తన కష్టాల్ని గట్టెక్కించేంత సొమ్ము దఖలు పడింది. ఆకాశం వైపు సూర్యుడు ఉన్న దిక్కుకు తిరిగి నమస్కారం చేసాడు. ఊరి వారి ఔదార్యానికి మురిసిపోయాడు. మరల వ్యవసాయం మొదలెట్టొచ్చు. కొంత కాలం ఆగి వ్యాపారం చేసుకోవచ్చు. ఊరు సమిష్టి తలంపు....వ్యక్తి శ్రేయస్సు పట్ల సామాజిక బాధ్యత.

**ఇప్పటికి ఏభై ఏళ్ల క్రితం.. అంటే 1970 దశకం**

రామ్మూర్తిరాజు అని ఒకడుండేవాడు. తెల్లటి గుబురు మీసాలు. నుదుట కుంకుమబొట్టు. ముంజేతికి కడియం. చూడగానే గౌరవం ఉట్టి పడుతుంది. ఉన్నదాంతో సంతృప్తి పడే పెద్ద మనిషి తరహా ఎవరికైనా పదీ పరకా కావాలంటే రామ్మూర్తిరాజే దిక్కు. అలా రప్పించుకుని సాయపడటం సరదా. అవసరానికి ఆదుకునే మహానుభావుడు అంటారు సహాయం పొందినవారు. ప్రాంసరీ నోట్లు రాయించుకుంటాడు. సాక్షి సంతకాలు పెట్టించుకుంటాడు. మూడేళు గడిస్తే తిరగ రాయించుకుంటాడు. ఇచ్చే డబ్బు వెయ్యి నుంచి అయిదు వేల వరకు. అదే గొప్ప అప్పుడు.తమ్ముడు పుల్లంరాజు. ఆస్తి పంపకాలు అయ్యాయి. ఉమ్మడిలో అప్పులిచ్చిన బాపతు ప్రాంసరీ నోట్లు పంచుకోలేదు. అప్పులివ్వడమే తప్ప వసూలు చేయడం లేదని తమ్ముడికి లోలోన బాధ ఉంది. అన్నగారిని అడగలేడు. నోరు రాదు. ఆయన ఎదురు నిలిచి మాట్లాడలేడు. చిన్నప్పట్నుంచీ అంతే. ఇద్దరి మధ్య వయసు తేడా చాలా ఉంది కూడా తమ్ముడికి ఎదిగిన కొడుకు రవి. అప్పటికి కొత్త తరం. ఆవేశపరుడు."ఎందుకు భయం? పెద బావజీని అడిగితే కొంపలంటుకుంటాయా? ఎందుకు నోట్లు మురగబెట్టుకోవడం? నేనడగనా?" అన్నాడు రవి తండ్రితో .

# బాలికకు బంగారు భవితనిద్దాం

దేశంలోని బాలిలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, తగిన అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రతి ఏడాది జనవరి 24న కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ బాలికా దినోత్సవాన్నినిర్వహిస్తున్నది. ఆధునికయుగంలో బాలికలు అమ్మ గర్భంలోనుంచే వివక్షకు గురవుతున్నారు.మనిషి జీవితంలో బాల్యం ఎంతో మధురమైనది. స్వేచ్ఛగా జీవించి ,ఎదిగే హక్కు, బాలుడితో పాటు బాలికకు ఉంది. కానీ, ఇది ఆచరణలో అమలు కావడం లేదు. తల్లి గర్భంలో నలుసుగా పడింది మొదలు మన దేశంలో ఆడబిడ్డ ఎదుర్కొంటున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా బాలికల పట్ల కొనసాగుతున్న వివక్షతను తొలగించి , వారి సమగ్రాభివృద్దే లక్ష్యంగా 2009 నుంచి ప్రతి ఏటా జనవరి 24 న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నాము.ఇదే రోజు భారత మొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరగాంధీ గారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ చారిత్రక ఘట్టాన్ని మన దేశంలో మహిళా సాధికారతకు చిహ్నంగా చూడడం ఒక ఆనవాయితీగా వస్తుంది. దేశంలోని బాలిలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, తగిన అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జనవరి 24న కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ చొరవతో జాతీయ బాలికా దినోత్సవాన్ని పాటిస్తూ వస్తున్నారు. బాలికల హక్కులపై అవగాహన కల్పించడం, బాలికా విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారాలకు ప్రాముఖ్యం ఇవ్వడం కూడా బాలికా దినోత్సవం లక్ష్యాలు.నేటి ఆధునిక యుగంలో బాలికలు అమ్మ గర్భంలో నుంచే వివక్షకు గురవుతున్నారు. మన దేశంలో గుళ్ళో దేవత పూజలు, ఇంట్లో బాలికపై వివక్ష సంస్కృతి తరతరాల నుంచి కొనసాగుతుంది. ఈ సమస్య ఇలాగే కొనసాగితే ఎన్నో విపరీత పరిణామాలకు, సాంఘిక ఉత్పాతాలకు దారి తీస్తుందని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. మగపిల్లవాడు వంశోద్ధారకుడనే సామాజిక అపోహల వల్ల మగపిల్లలకు ప్రాధాన్యత పెరిగి లింగ నిష్పత్తి గాడితప్పుతుంది. 2001 జనాభా లెక్కలు ప్రకారం జాతీయ స్థాయిలో బాలబాలికల లింగ నిష్పత్తి 1000:927 కాగా...అది 2011 నాటికి 1000:914 పడిపోయింది. %చీఎఖీ%–5 ప్రకారం భారతదేశంలో 23శాతం బాల్యవివాహాలు జరుగుతున్నట్లు పేర్కొన్నది.రాష్ట్రాల వారీగా చూస్తే పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో 41శాతం బాల్యవివాహాలు జరుగుతున్నవి. ఇవీ గ్రామంలో అధికంగా ఉండడం ఆందోళనకరం. ఈ విషయంపై సామాజిక అవగాహన పెంచి పీడన నుంచి బాలికలకు విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఆశించిన ఫలితం దక్కడం లేదు. లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యలు చాప కింద నీరులా కొనసాగుతున్నాయి. తద్వారా జన్మనిచ్చే మహిళే జన్మ హక్కును కోల్పోవడం జరుగుతుంది. పేదరికం, నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, అక్రమ రవాణా బాలిక సాధికారతకి గొడ్డలుపెట్టుగా మారాయి. నేడు బాలికల రక్షణ కూడా ప్రశ్నార్థకంగా మారుంది. అత్యాచారాలకు, లైంగిక వేధింపులకు బలవుతున్నారు. ఇటీవల చిన్నారులపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పాక్సో) కింద కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తుంది.

**బాలిక ఎదుగుదలకు కృషి జరగాలి**

పలువురు భారతీయ మహిళలు ప్రపంచ నాయకులుగా విభిన్న రంగాలలో శక్తివంతమైన పాత్ర పోషిస్తున్నారు. అయినప్పటికీ దేశంలోని చాలా మంది మహిళలు, బాలికలు లోతుగా పాతుకుపోయిన పితృస్వామ్య అభిప్రాయాలు, నిబంధనలు, సంప్రదాయాల నుంచి విముక్తి కాలేకపోతున్నారని యునెస్కో స్పష్టం చేసింది. తద్వారా తమ హక్కులను పూర్తిగా అనుభవించలేకపోతున్నారని పేర్కొన్నది. బాలబాలికల సాధికారతకు సమానంగా మద్దతు ఇస్తే తప్ప భారతదేశం పూర్తిగా అభివృద్ధి చెందదని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో బాలికల హక్కులను కాపాడటంలో మొదట బాలికా విద్యను ప్రోత్సహించాలి. ఇది సమాజంలో అసమానతలను తగ్గిస్తుంది. దీనికై జాతీయ విద్యా విధానం–2020లో బాలిక అభివృద్ధికి లింగ సమ్మిళిత నిధి ప్రవేశపెట్టింది. ఇది నాణ్యమైన, సమానత్వంతో కూడిన విద్యను అందించడంలో ఎంతో తోడ్పడుతుంది.బాలికా సంక్షేమం నిధులతో ముడిపడి ఉంది. ఇప్పటివరకు వారికోసం పలు పథకాలు ప్రవేశ పెట్టినప్పటికి అమలుకు నిధులు సమస్య వెంటాడుతుంది. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలిక అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ చూపాలి. బేటీ బచావో– బేటి పఢావో" ప్రభుత్వనినాదమే కాదు మన అందరి నినాదం కావాలి. పౌర సంస్థలు, ప్రభుత్వం వారి హక్కుల పట్ల అవగాహన కల్పిస్తూ అభివృద్ధికి చిత్తశుద్దితో కృషిచేయాలి. తల్లిదండ్రులు ఆడపిల్లలను సంస్కృతి, సంప్రదాయాల పరిధిలో బంధించి వారి సాధికారతను దెబ్బతీయవద్దు. అబ్బాయిలతో సమానంగా విద్యావకాశాలను కల్పించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలి. అప్పుడే ఆడపిల్లల పట్ల వివక్ష తొలిగిపోయి రాజ్యాంగం సూచించిన లింగ సమానత్వం సాధ్యమవుతుంది. దేశంలోనే మొదటిసారి బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలు బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేశాయి. వారి ఎదుగుదలకు దోహదపడ్డాయి.తల్లిదండ్రులకు ఆడపిల్లలంటే భారం కాదని, వారి పట్ల సానుకూల దృక్పథం కనబరిచేలా ఈ పథకం ఉపకరించింది. అంతేకాకుండా బాలిక విద్య కోసం ప్రత్యేక గురుకులాలను సైతం ఏర్పాటుచేశారు. తద్వారా అనేకమంది బాలికలు ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత చదువులు చదివి రాణిస్తున్నారు. నేడు తక్షణమే బాలికలు, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలి. బాలికలకు సమాజంలో రక్షణ ఉందనే నమ్మకాన్ని కల్పించే బాధ్యత ప్రభుత్వం, పౌర సమాజం తీసుకోవాలి. అందుకే ఆడపిల్లని బతకనిద్దాం, చదవనిద్దాం. ఎదగనిద్దాం అనే నినాదంతో ముందుకెళ్లాలి.

## వారం రోజుల తరువాత మళ్ళీ పెరిగిన బంగారం ధరలు

ఈరోజు తెలుగు రాష్ట్రాలలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే...



15 నవంబర్ 2024 తేదీ నాడు ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణలో 22, 24 క్యారెట్ల బంగారంతో పాటు వెండి ధరల వివరాలను మీకోసం కింద తెలియ చేయడం జరిగింది. ఒక గ్రాము 22 క్యారట్ల బంగారం ధర రూ. 6945 గాను, 8 గ్రాముల బంగారం ధర రూ. 55,560 గా ఉంది. అలాగే 10 గ్రాముల (తులం) బంగారం ధర రూ. 69,450 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ. 100 పెరిగింది. స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి ఇక 24 క్యారెట్ల బంగారం విషయానికి వస్తే, ఒక గ్రాము ధర రూ. 7576 గాను, 8 గ్రాముల ధర రూ. 60,608 గాను, అలాగే 10 గ్రాముల ధర రూ. 75,760 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 110 తగ్గింది. అలాగే వెండి విషయానికి వస్తే, ఒక గ్రాము వెండి ధర రూ. 89.50 గాను , అలాగే 8 గ్రాముల వెండి ధర రూ. 716 గాను, అదేవిధంగా 10 గ్రాముల వెండి ధర రూ. 895 గా ఉంది, ఇక నిన్నటి ధరతో పోల్చితే ఈ రోజు వెండి ధరలో ఎలాంటి మార్పు లేదు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, ఒక గ్రాము 22 క్యారట్ల బంగారం ధర రూ. 6945 గాను, 8 గ్రాముల బంగారం ధర రూ. 55,560 గా ఉంది. అలాగే 10 గ్రాముల (తులం) బంగారం ధర రూ. 69,450 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ. 100 పెరిగింది. ఇక 24 క్యారెట్ల బంగారం విషయానికి వస్తే, ఒక గ్రాము ధర రూ. 7576 గాను, 8 గ్రాముల ధర రూ. 60,608 గాను, అలాగే 10 గ్రాముల ధర రూ. 75,760 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 110 తగ్గింది. తగ్గినట్లే తగ్గి మళ్ళీ పెరిగిన బంగారం ధరలు.. ఈరోజు హైదరాబాద్ లో తులం బంగారం ధర ఎంత ఉందంటే. పండగ రోజు కూడా భారీగా పెరిగిన బంగారం ధరలు.. ఏపీ, తెలంగాణలలో ఈరోజు ధరలు ఎలా ఉన్నాయంటే. గోల్డ్ లవర్స్ కి గుడ్ న్యూస్.. స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు..ఈరోజు తులం బంగారం రేటు ఎలా ఉందంటే. అలాగే వెండి విషయానికి వస్తే, ఒక గ్రాము వెండి ధర (%ాఅశ్రీజవతీ ్రాతీఅషవ ఏశీఝఎ%) రూ. 89.50 గాను , అలాగే 8 గ్రాముల వెండి ధర రూ. 716 గాను, అదేవిధంగా 10 గ్రాముల వెండి ధర రూ. 895 గా ఉంది, ఇక నిన్నటి ధరతో పోల్చితే ఈ రోజు వెండి ధరలో ఎలాంటి మార్పు లేదు.

## రానున్న రోజుల్లో 40 శాతం లాభాన్ని అందించే ఛాన్స్ ఉన్న 4 లార్జ్ క్యాప్ పవర్ స్టాక్స్

మీ వద్ద ఈ స్టాక్స్ ఉన్నాయా?




స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి ప్రముఖ గ్లోబల్ స్టాక్ బ్రోకరేజ్ కంపెనీలలో ఒకటి అయిన మాక్వారీ, లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన 4 పవర్ స్టాక్స్ కి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ 4 పవర్ స్టాక్స్ జాబితాలో మొదటిది ఎన్టీపీసీ లిమిటెడ్ కాగా, రెండవది పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్, ఇక మూడవది పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, చివరగా నాలుగవది ఆర్ఈసీ లిమిటెడ్ ఉన్నాయి. ఇక రానున్న రోజుల్లో ఈ 4 పవర్ స్టాక్స్ 40 శాతం వరకు లాభాన్ని అందించే అవకాశం ఉందని మాక్వారీ పెట్టుబడిదారులకు సూచించింది.

**ఆర్ఈసీ లిమిటెడ్ :** లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన ఆర్ఈసీ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు గ్లోబల్ బ్రోకరేజ్ కంపెనీ అయిన మాక్వారీ ప్రకటించింది. ఆర్ఈసీ లిమిటెడ్ షేరుకి రూ. 660 టార్గెట్ ప్రైజ్ తో పాటు బై రేటింగ్ ఇస్తున్నట్లు మాక్వారీ పెట్టుబడిదారులకు సూచించింది. ఒకవేళ ప్రస్తుత ధర వద్ద ఈ కంపెనీ షేరుని కొనుగోలు చేసినట్లైతే 29 శాతం లాభాన్ని పొందే అవకాశం ఉందని బ్రోకరేజ్ కంపెనీ తెలిపింది. ఇక ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో ఆర్ఈసీ లిమిటెడ్ ధర 0.57 శాతం లాభాపడి రూ. 511.35 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 654 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 327.85 గా ఉంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 1,35,000 కోట్లుగా ఉంది.

**పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ :** లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు గ్లోబల్ బ్రోకరేజ్ కంపెనీ అయిన మాక్వారీ ప్రకటించింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ షేరుకి రూ. 630 టార్గెట్ ప్రైజ్ తో పాటు బై రేటింగ్ ఇస్తున్నట్లు మాక్వారీ పెట్టుబడిదారులకు సూచించింది. ఒకవేళ ప్రస్తుత ధర వద్ద ఈ కంపెనీ షేరుని కొనుగోలు చేసినట్లైతే 36 శాతం లాభాన్ని పొందే అవకాశం ఉందని బ్రోకరేజ్ కంపెనీ తెలిపింది. ఇక ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ధర 0.87 శాతం లాభాపడి రూ. 465 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 580 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 302 గా ఉంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 1,54,000 కోట్లుగా ఉంది.

**పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్ :** లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు గ్లోబల్ బ్రోకరేజ్ కంపెనీ అయిన మాక్వారీ ప్రకటించింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్ షేరుకి రూ. 380 టార్గెట్ ప్రైజ్ తో పాటు బై రేటింగ్ ఇస్తున్నట్లు మాక్వారీ పెట్టుబడిదారులకు సూచించింది. ఒకవేళ ప్రస్తుత ధర వద్ద ఈ కంపెనీ షేరుని కొనుగోలు చేసినట్లైతే 19 శాతం లాభాన్ని పొందే అవకాశం ఉందని బ్రోకరేజ్ కంపెనీ తెలిపింది. ఇక ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్ ధర 0.28 శాతం నష్టపోయి రూ. 317 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 366.25 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 205.70 గా ఉంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 2,95,000 కోట్లుగా ఉంది.

**ఎన్టీపీసీ లిమిటెడ్ :** లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన ఎన్టీపీసీ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు గ్లోబల్ బ్రోకరేజ్ కంపెనీ అయిన మాక్వారీ ప్రకటించింది. ఎన్టీపీసీ లిమిటెడ్ షేరుకి రూ. 475 టార్గెట్ ప్రైజ్ తో పాటు బై రేటింగ్ ఇస్తున్నట్లు మాక్వారీ పెట్టుబడిదారులకు సూచించింది. ఒకవేళ ప్రస్తుత ధర వద్ద ఈ కంపెనీ షేరుని కొనుగోలు చేసినట్లైతే 24 శాతం లాభాన్ని పొందే అవకాశం ఉందని బ్రోకరేజ్ కంపెనీ తెలిపింది. ఇక ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో ఎన్టీపీసీ లిమిటెడ్ ధర 0.2 శాతం నష్టపోయి రూ. 380.30 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 448.45 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 245.95 గా ఉంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 3,69,000 కోట్లుగా ఉంది.

## రుణ గ్రహీతలకు షాక్ వడ్డీరేట్ల పెంచిన ఎస్బీఐ

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ రుణ గ్రహీతలకు షాకిచ్చింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని ఐదు బేసిస్ పాయింట్లు పెంచింది. ఎంపిక చేసిన కాలపరిమితి కలిగిన రుణాలపై మాత్రమే వడ్డీరేట్లను సవరించింది. దీంట్లోభాగంగా ఏడాది కాలపరిమితితో తీసుకునే రుణాలపై వడ్డీరేటును 0.05 శాతం సవరించడంతో రేటు 9 శాతానికి చేరుకున్నది. ఈ రేట్లు శుక్రవారం నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. మూడు, ఆరేండ్ల కాలపరిమితితో తీసుకునే రుణాలపై వడ్డీరేటును ఐదు బేసిస్ పాయింట్లు సవరించిన బ్యాంక్.. నెల, రెండేండ్లు, మూడేండ్ల రుణాలపై వడ్డీని యథాతథంగా ఉంచింది. గత కొన్నిరోజుల్లో ఎంసీఎల్ఆర్‌ని రెండు సార్లు సవరించింది.

# కంపెనీ చరిత్రలోనే భారీ డివిడెండ్ దీంతో ఒక్క రోజే ఏకంగా 20 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ టచ్ చేసిన షేర్ ధర











### స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి

స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన స్పెషాలిటీ కెమికల్స్ సెక్టార్ స్టాక్ అయిన మల్టీబేస్ ఇండియా లిమిటెడ్ తమ వాటాదారులకు గుడ్ న్యూస్ ని ప్రకటించింది. 2025 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ తో ముగిసిన రెండవ త్రైమాసికానికి గాను ఒక్కో ఈక్విటీ షేరుకి రూ. 53 మధ్యంతర డివిడెంట్ ని కంపెనీ బోర్డు సిఫార్స్ చేసింది. అలాగే ఈ మధ్యంతర డివిడెంట్ కి సంబంధించి నవంబర్ 27, 2024 ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించడం జరిగింది. ఈ డివిడెండ్ అనేది కంపెనీ చరిత్రలోనే అతిపెద్ద డివిడెండ్ గా నిలిచింది. కంపెనీ మధ్యంతర డివిడెండ్ ని ప్రకటించడంతో నిన్నటి ట్రేడింగ్ లో ఈ కంపెనీ షేర్ ధర ఏకంగా 20 శాతం లాభాపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేయడం జరిగింది. మరొకవైపు గత ఏడాది కాలంలో ఈ కంపెనీ తమ వాటాదారులకి 48 శాతం లాభాన్ని అందించడం జరిగింది. ఇక మల్టీబేస్ ఇండియా లిమిటెడ్ షేరుకి సంబంధించిన పూర్తి వివరాలను మీ కోసం కింద తెలియచేయడం జరిగింది.

**మధ్యంతర డివిడెండ్ :** కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసికానికి గాను రూ. 10 ఫేస్ వ్యాల్యూ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరుకి రూ. 53 మధ్యంతర డివిడెండ్ ను సిఫార్స్ చేయడం జరిగిందని, అలాగే ఈ డివిడెండ్ కి సంబంధించిన రికార్డు డేట్ ని నవంబర్ 27, 2024 గా డైరెక్టర్ల బోర్డు నిర్ణయించిందని కంపెనీ తెలిపింది. ఇక ఎవరైతే రికార్డు తేదీ నాటికి తమ డీమ్యాట్ అకౌంట్ లో కంపెనీకి చెందిన షేర్లను కలిగి ఉంటారో వారికి మాత్రమే ఈ మధ్యంతర డివిడెండ్ ని చెల్లించనున్నట్లు కంపెనీ తమ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. ఇక అర్హులైన వాటాదారులకు ఈ మధ్యంతర డివిడెండ్ ని డిసెంబర్ 12 లోగా చెల్లించనున్నట్లు కంపెనీ తెలిపింది.

**ఆర్థిక ఫలితాలు :** తాజాగా కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ తో ముగిసిన రెండవ త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. దీని ప్రకారం, రెండవ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 113.43 శాతం పెరిగి రూ. 4.29 కోట్లుగా నమోదు అయ్యింది. ఇక సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ సేల్స్ 13.28 శాతం పెరిగి రూ. 18.42 కోట్లుగా నమోదు చేయడం జరిగింది.

**షేర్ అవుట్ లుక్ :** చివరి ట్రేడింగ్ సెషన్ లో మల్టీబేస్ ఇండియా లిమిటెడ్ షేరు ధర 20 శాతం లాభపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేసి రూ. 328.30 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 337.45 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 215.15 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 12 శాతం లాభాన్ని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 23 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 13 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో సుమారు 48 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో సుమారు 161 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 414.31 కోట్లుగా ఉంది.

**కంపెనీ ప్రొఫైల్ :** మల్టీబేస్ ఇండియా లిమిటెడ్ అనేది 20 కంటే ఎక్కువ రకాల సిలికాన్ ఆధారిత ప్రొడక్ట్స్ తో పాటు థర్మోప్లాస్టిక్ ఎలాస్టోమర్లను ఉత్పత్తి చేసే కంపెనీ. ఈ కంపెనీని 1991 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఈ కంపెనీలో కేవలం 24 మంది ఉద్యోగులు మాత్రమే పని చేస్తున్నారు. ఈ కంపెనీ కేంద్ర పాలిత ప్రాంతం అయిన ధామన్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

# మీ ఇన్వెస్ట్మెంట్ ని దాదాపు డబుల్ చేసే ఐపీఓ వచ్చేస్తోంది

### ఇంకెందుకు ఆలస్యం వెంటనే డబ్బులు సిద్ధం చేసుకోండి..




ఐపీఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్) లలో ఇన్వెస్ట్ చేసి మంచి లిస్టింగ్ గెయిన్స్ పొందాలని భావించే స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల కోసం వచ్చే వారం నుంచి మరో కొత్త ఎస్ఎంఈ ఐపీఓ ఓపెన్ అవ్వనుంది. దేశంలో స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చెందిన డిఫెన్స్ ప్రొడక్ట్స్ ఇండస్ట్రీకి ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ సొల్యూషన్స్ ని అందించే కంపెనీ అయిన సీ2సీ అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ కి సంబంధించిన ఐపీఓ నవంబర్ 22, 2024 నుంచి సబ్ స్క్రిప్షన్ కోసం ఓపెన్ అవ్వనుంది. ఇక ఈ కొత్త ఐపీఓ నవంబర్ 22 నుంచి ఓపెన్ అయ్యి నవంబర్ 26 వరకు అందుబాటులో ఉండనుంది. స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి ఈ ఐపీఓ ద్వారా కంపెనీ మొత్తం రూ. 99.07 కోట్లని సమీకరించాలని భావిస్తుంది. ఐపీవో ప్రైస్ బ్యాండ్ ను ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 214 నుంచి రూ. 226 లుగా కంపెనీ నిర్ణయించింది. ఇక ఈ ఐపీఓలో పాల్గొనాలనుకునే పెట్టుబడిదారులు కనీసం 600 షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది, అనగా రూ. 1,35,600 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఈ కంపెనీ షేర్లు నవంబర్ 29 న ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీ అయిన ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో లిస్ట్ కానున్నాయి. ఈ ఐపీవో ద్వారా కంపెనీ ఫ్రెష్ ఇష్యూ కింద రూ. 10 ఫేస్ వ్యాల్యూ కలిగిన 43,83,600 ఈక్విటీ షేర్లను విక్రయించి రూ. 99.07 కోట్లని పొందాలని భావిస్తుంది. ఇక ఈ ఐపీఓ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రస్తుతం బెంగళూరులో ఉన్న ఎక్స్పీరియన్స్ సెంటర్ ని అప్ గ్రేడ్ చేయడంతో పాటు దుబాయ్ లో కొత్త ఎక్స్పీరియన్స్ సెంటర్ ని ఏర్పాటు చేయడం కోసం కావాల్సిన క్యాపిటల్ ఎక్స్పెండిచర్ కోసం, అలాగే దుబాయ్ తో పాటు బెంగళూరులో ఫిట్ అవుట్స్ ఏర్పాటు చేయడం కోసం, అదేవిధంగా బెంగళూరులో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఎక్స్పీరియన్స్ సెంటర్ సెక్యూరిటీ డిపాజిట్ కోసం, ఇక వర్కింగ్ క్యాపిటల్ అవసరాల కోసం, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించనుంది. ఈ ఐపీఓకి లింక్ ఇన్ టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్టార్ గా వ్యవహరించనుండగా, మార్క్ కార్పొరేట్అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బీలైన్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఐపీఓ బుక్ రన్నింగ్ లీడ్ మ్యానేజర్స్ గా వ్యవహరించనుంది. ఇక ఈ ఐపీఓలో రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం వాటాను, అలాగే క్యూఐబీలకు 50 శాతం వాటాను, అదేవిధంగా ఎన్ఐఐలకు 15 శాతం వాటాను కంపెనీ కేటాయించడం జరిగింది. త్వరలో అందుబాటులోకి డీసెంట్ లిస్టింగ్ గెయిన్స్ ని అందించే ఐపీఓ.. ఈరోజు గ్రే మార్కెట్ ప్రీమియం ఎంతంటే. వచ్చే వారం నుంచి ఓపెన్ అవ్వనున్న టెక్స్టైల్ ఐపీఓ.. దీని గ్రే మార్కెట్ ప్రీమియం ఎంతంటే. వచ్చే వారం నుంచి ఓపెన్ అవ్వనున్న ఎస్ఎంఈ ఐపీఓ.. ఈ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ఎంతంటే. ఇక ఈ ఐపీఓకి సంబంధించిన డేట్స్ ను ఒకసారి పరిశీలిస్తే, నవంబర్ 27 న షేర్లు ఎలాట్మెంట్ జరగనుండగా, నవంబర్ 28 న ఎలాట్మెంట్ వచ్చిన వారి డీమ్యాట్ అకౌంట్ లో షేర్లను క్రెడిట్ చేస్తారు, ఇక నవంబర్ 29న షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ అయిన ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో లిస్ట్ అవ్వనున్నాయి. ఇక ఈ రోజు సీ2సీ అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఐపీఓకి సంబంధించిన గ్రే మార్కెట్ ప్రీమియం (జీఎంపీ) రూ. 200 లుగా ఉంది. దీని అర్థం ఒకవేళ మీకు ఈ ఐపీఓ అలాట్మెంట్ లభించినట్లైతే, మీరు 90 శాతం లిస్టింగ్ గెయిన్స్ ని పొందే అవకాశం ఉంటుంది.

# లక్కీ ఛాన్స్ కొట్టేసిన ఈ కంపెనీ షేర్ హోల్డర్స్

### కేవలం 4 ఏళ్లలో రూ. 1 లక్షని రూ. 33 లక్షలు చేసిన మల్టీబ్యాగర్ స్టాక్..



ఇంజనీరింగ్ సెక్టార్ కి చెందిన మిడ్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన పీటీసీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేరు గత 4 ఏళ్లలో ఏకంగా 3200 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది. మిడ్ క్యాప్ కేటగిరికి చెందిన ఇంజనీరింగ్ సెక్టార్ స్టాక్ అయిన పీటీసీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేరు గత 4 సంవత్సరాలలో తమ షేర్ హోల్డర్స్ కి భారీ లాభాలను అందించి వారిపై కనక వర్షం కురిపించింది. ఈ కంపెనీ షేర్లు గత 4 ఏళ్లలో ఏకంగా 3200 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది. స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి దీని అర్థం ఒకవేళ మీరు 4 ఏళ్ల క్రితం ఈ కంపెనీలో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉన్నట్లయితే, ఇప్పుడు దాని విలువ సుమారు రూ. 33 లక్షలుగా ఉండేది. సరిగ్గా 4 సంవత్సరాల క్రితం రూ. 373 లుగా ఉన్న ఈ కంపెనీ షేర్ ధర ఇప్పుడు రూ. 11095 వద్ద ట్రేడ్ అవుతుంది. కంపెనీ స్టాక్ అవుట్ లుక్ ను ఒకసారి పరిశీలిస్తే, ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో పీటీసీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేరు ధర 0.3 శాతం నష్టపోయి రూ. 11095.20 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 15,650 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 5064 గా ఉంది. గత వారం రోజులలో ఈ షేరు సుమారు 8 శాతం నష్టాన్ని, అలాగే గత నెల రోజులల్లో ఈ షేరు సుమారు 18 శాతం నష్టాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో ఈ షేరు సుమారు 50 శాతం లాభాన్ని, ఇక గత ఏడాది కాలంలో ఈ షేరు సుమారు 115 లాభాన్ని, అదే గత ఐదేళ్ల కాలంలో సుమారు 7079 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 16,530 కోట్లుగా ఉంది. కంపెనీ ప్రొఫైల్ విషయానికి వస్తే, పీటీసీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనేది ఏరో స్పేస్, డిఫెన్స్, ఇండస్ట్రియల్ తో సహా వివిధ విభాగాలలో క్రిటికల్, సూపర్ క్రిటికల్ ఆపరేషన్స్ కోసం హై ప్రెసిషన్ మెటల్ కంపోనెంట్స్ ని అందించే ప్రపంచంలోనే ప్రముఖ సప్లయర్ లలో ఒకటి. ఈ కంపెనీని 1963 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఈ కంపెనీ ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో కేంద్రంగా తమ వ్యాపార కార్యాకలాపాలను నిర్వహిస్తుంది. జూన్ 2024 నాటికి ఈ కంపెనీలో మొత్తం 519 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

# టోకు ధరలూ పైపైకే..

టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం గణాంకాలూ పెరిగాయి. గత నెలలో 4 నెలల గరిష్ఠాన్ని తాకినట్టు గురువారం విడుదలైన ప్రభుత్వ వివరాల్లో తేలింది. అక్టోబర్‌లో హోల్‌సేల్ ద్రవ్యోల్బణం 2.36 శాతంగా నమోదైనట్టు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఈ ఏడాది జూన్ (3.43 శాతం) తర్వాత ఇదే అత్యధికం. సెప్టెంబర్‌లో 1.84 శాతంగానే ఉన్నది. నిరుడు అక్టోబర్‌లోనైతే మైనస్ 0.26 శాతమే కావడం గమనార్హం. ఇక ఇప్పటికే అక్టోబర్ నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 14 నెలల గరిష్ఠ స్థాయిని తాకుతూ 6.21 శాతంగా నమోదైన విషయం తెలిసిందే. ఇది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రిటైల్ ఇన్‌ఫ్లేషన్ కట్టడికి పెట్టుకున్న గరిష్ఠ సహన పరిమితి (6 శాతం) కంటే ఎక్కువ.

**ఆహార ధరలే కారణం**



కూరగాయలు తదితర ఆహారోత్పత్తుల ధరలు విపరీతంగా పెరిగినట్టు అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. తయారీ వస్తూత్పత్తుల రేట్లూ పరుగులు పెట్టాయని స్పష్టమైంది. ఈ క్రమంలోనే హోల్‌సేల్ మార్కెట్‌లో ఆహారోత్పత్తుల ధరల సూచీ అక్టోబర్‌లో 13.54 శాతానికి ఎగిసింది. అంతకుముందు నెల సెప్టెంబర్‌లో ఇది 11.53 శాతంగా ఉన్నది. కూరగాయల ధరల్లో 63.04 శాతం పెరుగుదల కనిపిస్తున్నది. సెప్టెంబర్‌లో ఇది 48.73 శాతం. ముఖ్యంగా ఆలుగడ్డ, ఉల్లిగడ్డ ధరలు 78.73 శాతం, 39.25 శాతం శ్రేణిలోనే కదలాడుతున్నాయి. కాగా, రిటైల్ మార్కెట్‌లో ఆహారోత్పత్తుల ధరల సూచీ (సీఎఫ్‌పీఐ) 10.87 శాతానికి ఎగబాకింది.

**వడ్డీరేట్ల కోతలకు బ్రేక్?**

అటు రిటైల్ ద్రవ్యోల్బణం, ఇటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణం.. రెండూ భారీగా పెరిగిన నేపథ్యంలో ఆర్బీఐ వడ్డీరేట్ల కోతల అంచనాలకు బ్రేక్ పడినట్టైంది. గత నెల్లోనే ఆర్బీఐ తమ మానిటరీ పాలసీని న్యూట్రల్‌కు మార్చింది. ఫలితంగా వచ్చే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లు ఇక తగ్గే అవకాశాలే ఉన్నాయని అంతా అనుకున్నారు. కానీ తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు ఈ ఆశలపై నీళు చల్లినట్టైంది. డిసెంబర్‌లో జరుగబోయే ద్రవ్యసమీక్షలోనూ రెపోరేటు యథాతథంగానే ఉండొచ్చంటున్నారు. ఇంకొందరైతే పెరిగేందుకూ ఆస్కారముందన్న అంచనాల్ని వెలిబుచ్చుతున్నారు. ఇదే జరిగితే కీలక రంగాలపై పెను భారం పడినట్టే. కరోనాతో చతికిలపడిన దేశ ఆర్థిక వ్యవస్థలో తిరిగి ఉత్సాహాన్ని నింపేందుకు వరుసగా వడ్డీరేట్లను తగ్గిస్తూపోయిన ఆర్బీఐ.. ఆ తర్వాత విజృంభించిన ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు అదే రీతిలో పెంచుతూపోయిన విషయం తెలిసిందే. ఆపై గత ఏడాది ఏప్రిల్ నుంచి గరిష్ఠ స్థాయిల్లోనే రెపో రేటు (6.50 శాతం)ను ఉంచుతూ వస్తున్నది. మొత్తానికి పెరుగుతున్న ద్రవ్యోల్బణం.. ఆర్బీఐ వడ్డీరేట్ల కోతలకున్న అవకాశాల్ని మరికొన్ని నెలలు వెనక్కి నెడుతున్నదని చెప్పక తప్పదు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332